RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 60 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి సోమవారం 13-04-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## ప్రసిద్ధ గాయని

# ఆశా భోంస్లే కన్నుమూత




ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించగా ఆదివారం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే ధ్రువీకరించారు. తన తల్లి అంత్యక్రియలను సోమవారం సాయంత్రం ముంబైలోని శివాజీ పార్క్‌లో నిర్వహిస్తామని చెప్పారు. 1933లో జన్మించిన ఆశా భోంస్లే పదేళ్ల వయసులో ఒక మరాఠీ సినిమాలో తొలి పాటను పాడారు. ఆ తరువాత దాదాపు ఎనిమిది దశాబ్దాల పాటు తన అద్భుత గాత్రంతో సంగీత ప్రియులను అలరించారు. 2023లో తన 90వ పుట్టిన రోజు సందర్భంగా దుబాయ్‌లో లైవ్ కార్యక్రమంలో ఏకంగా మూడు గంటల పాటు పాడి అభిమానులను ఆశ్చర్యంలో ముంచెత్తారు.

సంగీత ప్రపంచంలో ఎనలేని ప్రతిభ కనబరిచిన ఆమె పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లతో పాటు అనేక ఇతర సత్కారాలను అందు కున్నారు. ఆశా భోంస్లే మృతిపై వివిధ రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## ఆశా భోంస్లే మృతిపై

# సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, లోకేష్ నివాళి




**అమరావతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) (గాంధ్రుర్షు దీప్తశింశ్రీవ) తుది శ్వాస విడిచారు. నిన్న (శనివారం) సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చేర్పించగా ఈరోజు (ఆదివారం) తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సినిమా రంగానికి ఆశా భోంస్లే చేసిన సేవలను కొనియాడారు.

**ఆశాభోంస్లే బహుముఖ ప్రజ్ఞాశాలి: సీఎం చంద్రబాబు**

ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణవార్త విని తీవ్రంగా విచారించానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఒక దిగ్గజ, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, భారతీయ గాయనిగా ఆమె పేరు సంపాదించారని కొని యాడారు. సంగీత పరిశ్రమకు ఆమె చేసిన అసాధారణమైన సేవలు ఏడు దశాబ్దాలకు పైగా విస్తరించి ఉన్నాయని తెలిపారు. ఆమె పాడిన పాటలు తరతరాలను సుసంపన్నం చేశాయని అన్నారు. పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత అయిన ఆమె వారసత్వం భారతదేశ సంగీత వారసత్వంలో ఒక అంతర్భాగంగా నిలిచి, యుగ యుగాల పాటు ప్రతిధ్వ నిస్తూనే ఉంటుందని చెప్పు కొచ్చారు. ఆమె కుటుంబ సభ్యులకు, స్నేహి తులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. తరువాయి 2లో..

# జూన్ 26 నుంచి గోదావరి పుష్కరాలు

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**రాజమండ్రి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** ఏడాది జూన్ 26వ తేదీ నుంచి జరగనున్న గోదావరి పుష్కరాలకు పలు దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. అన్ని దేవాలయాలను పున: నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలు నిర్వహించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చాలా అనుభవం ఉందని తెలిపారు. సీఎంగా చంద్రబాబు ఇప్పటికే రెండుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించగా మూడోసారి వచ్చే ఏడాది జరగనున్న పుష్కరాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ప్రస్తావించారు. రాజమండ్రిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్ని శాఖల అధికారులకు ఆదేశించారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఇప్పటికే మూడు సమీక్ష సమావేశాలు జరిగాయని తెలిపారు. ఈరోజు గోదావరి పుష్కరాలకు సంబంధించి రాజమండ్రిలో రూ.9.55 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశామని వివరించారు. రాజమండ్రితోపాటు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని దేవాలయాలను గోదావరి పుష్కరాలకు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇప్పటికే 43 దేవాలయాల పున: నిర్మాణం కోసం రూ.51 కోట్ల నిధులు మంజూరు చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 23 నెలల పాలనలో దేవాదాయ ధర్మాదాయ శాఖకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలో ధూప, దీప, నైవేద్యాలను 162 దేవాలయాల్లో అమలు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం..

## ప్రజలకు అధికారుల హెచ్చరిక..

# జగన్‌ది ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదం : నిమ్మల



**అమరావతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదంతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. చంపేస్తాం, నరుకుతాం, అంతు చూస్తామంటున్నారని మండిపడ్డారు. "అధికారంలోకి వస్తే ఉన్నవి పడగొడతాం, పనులు ఆపేస్తాం అని జగన్ అంటున్నారు. పరిటాల రవి నుంచి వివేకా హత్య వరకు సాక్షులు ఎలా చనిపోతున్నారు. రంగా హత్యలో ప్రధాన నిందితుడి కుమా రుడు ఎక్కడ ఉన్నారు? డ్రగ్స్‌తో యువతకు ఉపాధి కల్పించడమే ఆయన పాలసీ. గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టాలి" అని అన్నారు.

## జులై 3 నుంచి

# అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం



**అమర్‌నాథ్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** దక్షిణ కశ్మీర్‌లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమరనాథుడిని దర్శించుకునేందుకు ఏటా వైభవంగా నిర్వహించే అమర్‌నాథ్ యాత్ర (గామిఖతీఅఫ్ష్ఘ్షేతీఖ 2026) తేదీలు ఖరారయ్యాయి. జులై 3 నుంచి ఇది ప్రారంభం కానుందని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదివారం ప్రకటించారు. 57 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర.. ఆగస్టు 28న ముగుస్తుందన్నారు. యాత్ర చేపట్టాలనుకునే భక్తులు ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. జమ్మూకశ్మీర్ బ్యాంకు, ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యెస్ బ్యాంకులకు చెందిన 554 శాఖల్లో అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. బోర్డు నిబంధనల ప్రకారం.. పదమూడేళ్లలోపు వయసున్న పిల్లలను, 70 ఏళ్లకు పైబడిన వృద్ధులను ఈ యాత్రకు అను మతించరు.

## జగన్.. ఫ్యాన్ తీసేసి..

# 'గొడ్డలి' గుర్తు పెట్టుకో

## హోం మంత్రి అనిత



**అమరావతి, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** 'వినాశనం.. విధ్వంసం' వైకాపా సిద్ధాంతమని, నినాదం 'రప్పా రప్పా' అని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. జగన్ వైకాపాకు ఫ్యాన్ గుర్తు తీసేసి.. గొడ్డలి పెట్టుకోవాలని చురకలు అంటించారు. జగన్ మావిగన్ వ్యాఖ్యలపై అనిత వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తండ్రి మరణాన్ని అధికారం కోసం వాడుకున్నారని, తల్లి, చెల్లిని రోడ్డుకీడ్చిన జగన్ నైజాన్ని ప్రజలు గుర్తించాలని హితవు పలికారు. మరోవైపు తరువాయి 2లో..

## బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే

# శాంతి భద్రతలు

## ప్రధాని నరేంద్ర మోదీ



**పశ్చిమ బెంగాల్, ఏప్రిల్ 12 :** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాం దోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటు దారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతి భద్రతలపై శ్వేతపత్రాన్ని విడు తరువాయి 2లో..

# పాలన అనేది సినిమా కాదు, రీటేక్స్ ఉండవు

## విజయ్ ఎంట్రీపై చిదంబరం



**శివగంగ, ఏప్రిల్ 12 :** తమిళగ వెట్రి కళగం (౧ఎఖ) అధ్యక్షుడు విజయ్ రాజకీయ ప్రవేశంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాలన అనేది సినిమా కాదని, ఇందులో రీటేక్స్ ఉండవని అన్నారు. శివగంగలో శనివారంనాడు జరిగిన ర్యాలీలో చిదంబరం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీవీకే పార్టీకి రాజకీయ అనుభవం లేదని అన్నారు. నాయ కత్వం అంటే ప్రజలతో మాట్లాడా లని, మమేకం కావాలని అన్నారు. 'విజయ్ పార్టీ ఒకటి రాజకీయాల్లోకి వచ్చింది. వారికి రాజకీయ అనుభవం లేదు. ఈరోజు ఆయన (విజయ్) కారైకుడి వచ్చారు. ఏమీ మాట్లాడ కుండా వెళ్లిపోయారు. ఇదెలా కుదురుతుంది? రాజకీయాలంటేనే మాట్లాడటం? అవునా కాదా? రాజకీయా లంటేనే చర్చ. నేను నా అభిప్రాయాలు చెప్పినప్పుడు ఆయన తన అభిప్రాయాలు చెప్పగలిగితే అది సరైన డిబేట్ జరుగుతుంది. నేనైతే మాట్లాడకుండా ఉండ లేను' అని చిదంబరం - మిగతా 2లో..

మొదటిపేజీ తరువాయి...

## ఆశా భోంస్లే మృతిపై
## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, లోకేష్ నివాళి

**ఆశా భోంస్లే యువతను ఉర్రూతలూగించారు: పవన్ కల్యాణ్**

ప్రముఖ గాయని ఆశా భోంస్లే కన్నుమూశారని తెలిసి చింతించానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆశాజీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. మధుర గాయనిగా సుదీర్ఘ కాలం హిందీతోపాటు మరాఠీ, తెలుగు, బెంగాలీ వంటి భాషల్లో సినీ గీతాలు ఆలపించారని కొనియాడారు. పాశ్చాత్య సంగీత శైలి గీతాలను ఆలపించి ఒక తరం యువతను ఉర్రూతలూగించారని అన్నారు. దమ్ మారో దమ్, చురా లియా హై తుమ్నే, ఇన్ అంకో కి మస్తీ, రాధా కైసే న జలే ఇలాంటి గీతాలతో సినీ, సంగీతాభిమానులను అలరించారని కీర్తించారు. తెలుగులో ఆశాజీ పాడిన గీతాలు తక్కువే అయినా హిందీ గీతాలతో తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితమేనని చెప్పారు. ఆశా భోంస్లే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**ఆశా భోంస్లే పాట రూపంలో జీవించే ఉంటారు: నారా లోకేశ్**

భారతీయ భాషల్లో 80 ఏళ్ల పాటు తన సుమధుర స్వరంతో వీనుల విందైన పాటలు అందించిన లెజెండరీ సింగర్ ఆశా భోంస్లే అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. ఆశాజీ భౌతికంగా మనకు దూరమైనా ఆమె పాట రూపంలో జీవించే ఉంటారని కీర్తించారు. మహా గాయని మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని నారా లోకేశ్ పేర్కొన్నారు.

## బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే శాంతి భద్రతలు

దల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతి పరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృ త్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకా లను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## పాలన అనేది సినిమా కాదు, రీటేక్స్ ఉండవు

అన్నారు. తాను కేంద్ర హోం మంత్రిగా, ఆర్థిక మంత్రిగా పనిచేశాననీ, ప్రతిసారి ప్రజల దగ్గరకు వస్తుంటాయని, కారులో ఒంటరిగా ప్రయాణిస్తుంటానని, ప్రజలకు సంబంధించిన ఏ అంశాన్నైనా చర్చించేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు.


**పాలన అంటే... :** 'సినిమాలకు పూర్తి భిన్నం పాలన. ఏ విధానాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరుతుందో దానిని పాలనగా చెబుతాం. ప్రజాధనం ఎలా ఉపయోగించాలి, ప్రజలకు నిజమైన ప్రయోజనం ఎలా చేకూర్చాలి, అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందనేది పాలనకు సంబంధించినవి. పాలన అనేది అంత సులువు కాదు. నేను 20 ఏళ్ల పాటు పాలన సాగించిన అనుభవంతో చెబుతున్నాను. అదేమంత సులభం కాదు' అని చిదంబరం చెప్పారు. పాలనలో రీటేక్‌లు ఉండవని, సినిమాల్లో ఒక టేక్ బాగుండకపోతే మరో టేక్ చేయవచ్చని, ప్రభుత్వయంత్రాంగం అలా కాదని చెప్పారు. ఒకసారి నిర్ణయం అంటూ తీసుకుంటే దానికి రీటేక్‌లు ఉండవని,

నిర్ణయం యథాతథంగా అమలుకావాల్సిన ఉంటుందని వివరించారు. కాగా, ఈ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ కూటమిలో భాగంగా కాంగ్రెస్ పోటీ చేస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

### జగన్.. ఫ్యాన్ తీసేసి..
## 'గొడ్డలి' గుర్తు పెట్టుకో

కడప జిల్లా ఖాజీపేటలో కీర్తన అనే యువతిని హత్య చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తప్పవని అనిత స్పష్టం చేశారు. ఒత్తిడి వల్లే నిందితులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, భయంతో పారిపోయేందుకు యత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఏదేమైనా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆమె వెల్లడించారు.

## ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం..
### ప్రజలకు అధికారుల హెచ్చరిక..




**ఏలూరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్)** :ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలు కొత్తూరు, వాడపల్లి పరిసరాలలో పెద్దపులి సంచరిస్తోంది. ఆ పెద్దపులి అల్లూరి జిల్లా మాంటూరు నుంచి గోదావరి నది దాటి ఏలూరు జిల్లాలోకి తిరిగి ప్రవేశించింది. అటవీ శాఖ అధికారులు వీడియో ట్రాకర్ సాయంతో నిరంతరం పెద్దపులి కదలికలను పర్యవేక్షిస్తున్నారు. పెద్దపులి సంచారం నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రజలకు పలు హెచ్చరికలు జారీ చేశారు. ముందు జాగ్రత్తగా రాత్రి వేళల్లో ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు.

ఊపిరి పీల్చుకున్న మన్యం వాసులు..

పెద్దపులి నది దాటటంతో రెండు వారాలుగా కంటి మీద కునుకులేకుండా అల్లాడిపోయిన మన్యం వాసులు ఊపిరి పీల్చుకున్నారు. మూడు రోజుల పాటు దేవీపట్నం, లింగవరం పరిసర ప్రాంతాల్లో పులి తిరిగింది. దేవీపట్నం, అగ్రహారం పరిసర ప్రాంతాల్లో గోదా వరిని దాటుకుని ఏలూరు జిల్లా పోలవరం మండలం సింగనపల్లికి చేరుకుంది. అది పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతం కావటంతో నిర్వాసితులు గ్రామాన్ని ఖాళీ చేసి పునరావాస కాలనీలకు వెళ్లిపోయారు.

## గాజువాకలో మంటల్లో మినీ బస్సు



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** గాజువాక ఆటోనగర్‌లో ఓ మినీ బస్సులో మంటలు చెలరేగాయి. వినీత టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సును షోరూమ్‌కు తీసుకెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్ దిగిపోయాడు. మంటల్లో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఘటనాస్థలికి చేరు కున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు వచ్చినట్లు తెలుస్తోంది.

## కళాభారతి నిర్వహిస్తున్న
## ఐదు రోజుల ఉత్సవాలకు విజయవంతం అవ్వాలి : డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :**కళాభారతి - కీ॥శే॥ పైడా కౌషిక్ నాటకోత్సవములు 2026 కళా భారతి కార్యదర్శి శ్రీరామ దాస డాక్టర్ రాంబాబు, మహా రాజ పోషకులు శ్రీ పైడా కృష్ణ ప్రసాద్, నేటి ముఖ్య అతిథి పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, గౌరవ అతిథి ఆర్ హెచ్ నారాయణ, ట్రస్టీ సుసర్ల రామగోపాల్,డాక్టర్ కేజీ వేణు జ్యోతి ప్రకాశనం చేసి శు భారంభం చేశారు. నేటి ముఖ్యఅతిథి Dr. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఐదు రోజుల నాటకోత్సవాలను ప్రారంభ సూచికంగా ప్రారంభిస్తున్నట్టు డిక్లేర్ చేశారు. ముందుగా కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ కళాభారతి కళలను ప్రోత్సహించడానికి కట్టుబడి గత 40 సంవత్సరాలుగా సేవ చేస్తోందని ఇంకా చేస్తూనే ఉంటుందని, అతి తక్కువ అద్దెకు కళాభారతి అందరికీ అందుబాటులో ఉండే విధంగా నడుపుతున్నామని అన్నారు. ఈ నాటకోత్సవాల మహారాజ పోషకులుగా రాజా 2018 వరకు ఉన్నారని, 2019 నుంచి మహారాజ పోషకులుగా శ్రీ పైడా కృష్ణ ప్రసాద్ వ్యవహరిస్తున్నారని, ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య అతిథి డా, లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ నాటకాల ద్వారా చక్కటి సందేశాలను సమాజానికి అందించవచ్చు అని అటువంటి నాటక కళను కళాకారులను ప్రోత్సహిస్తూ కళాభారతి నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉత్సవాలకు విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారని అన్నారు. విశిష్ట అతిథి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ వారి సంకల్పం ఎంత గొప్పదో 40 అయినా వారి ఆశయాలను కొనసాగిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కమిటీ వారిని అభినందించారు.ఈరోజు స్వర్గీయ బి.వి.ఎ. నాయుడు స్మారక కళా ప్రాంగణంగా పరిగనించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు

సభ అనంతరం 6.45 ని॥లకు,హేలాపురి కల్చరల్ అసోసియేషన్, ఏలూరు వారి "అనగనగా ఓ రాత్రి" రచన: పి.వి. సత్యనారాయణదర్శకత్వం: మహ్మద్ ఖాజావలిఇంటింటికి బొట్టు- విజయానికి తొలిమెట్టు

కార్యక్రమంలో భాగంగా ఎమ్.ఎల్.ఏ. నర్సింహం తన నియోజకవర్గ పరిధిలోని ఒక గిరిజన తండాకు మందీ మార్బలంతో వెళతారు. హఠాత్తుగా తీవ్రవాదులు దాడిచేయడంతో, గిరిజనుడైన బాలియా కుటుంబం దగ్గర తలదాచుకుంటాడు. ఎమ్.ఎల్.ఏ. రక్షణకు హామీ ఇచ్చిన ఆ కుటుంబ - ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్.ఎల్.ఏ.ని రక్షిస్తుంది. గిరిజన ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను ఆ రాత్రి స్వయంగా తెలుసుకున్న ప్రజాప్రతినిధి చలించిపోతాడు. అంతకష్టంలోనూ ప్రాణాలకు తెగించి తమను కాపాడిన ఆ గిరిజన ప్రజల నిజాయితీకి కరుడుట్టిన ఎమ్.ఎల్.ఏ. ఆలోచనలో మార్పుచోటు చేసుకుంటుంది. ఆ చీకటి రాత్రి తనలోని స్వార్థంతో నిండిన అంధకారాన్ని తరిమికొట్టి, తన గిరిజన ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి శ్రీకారం చుడతాడు. రాత్రి గం. 7-45 ని॥లకు"రంగస్థల కళాభారతి" బిరుదు పురస్కార సభలో

శ్రీరామదాస ఐతీ. రాంబాబు, శమహారాజ పోషకులు శ్రీ పైడా కృష్ణ ప్రసాద్ నేటి ముఖ్య అతిథి వి ఎస్ మణికంఠ ఐపిఎస్ అలాగే విశిష్ట అతిథి పద్మభూషణ్ డాక్టర్ వై లక్ష్మీప్రసాద్ చేతులమీదుగా 2026 సంవత్సర జీవిత సాఫల్య పురస్కారం ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు ప్రయోక్త శ్రీ బొట్టా వేణుగోపాల రావుకు, బిరుదు తో పాటు పదివేల నగదు ఫలాలు దుస్తులు ఘనంగా సత్కరించారు. రెండవ నాటిక రాత్రి 8-15 ని॥లకు సహృదయ ద్రోణాదుల వారి"వర్క్ ఫ్రమ్ హటరీమ్" - ప్రతి మనిషిలోను ఏదో ఒక ప్రతిభ దాగివుంటుంది. తమ మనసుకి నచ్చిన పనిలో మమేకమైనప్పుడు అది మొగ్గతొడిగి వెల్లివిరు స్తుంది. ఆ ప్రతిభే మరోసారి చిక్కుల్లోకి నెట్టి, పరీక్షిస్తుంది. ఆ చిక్కుల్ని అధిగమించి అప్రతిహతంగా దూసుకుపోయే వాడే విశ్వాన్ని సైతం ఒడిసిపట్టగలడు. అనుకున్నది సాధించగలడు. సాధరణ సాఫ్ట్వేర్ ఉద్యోగి సుధీర్ వంటల్లోనూ నిష్ణాతుడు. అతివలకన్నా అద్భుతంగా రుచికరమైన వంటలుచేసే ప్రావీణ్యం అతని సొంతం, గమ్మత్తేమిటంటే వంట చేయటమంటే ఆసక్తిలేని సౌమ్య అతనికి అర్థాంగిగా రావటం, కాఫీ కూడా కలపటం కూడా నేర్చుకోని భార్యతో కొత్త కాపురం మొదలెడతాడు. దానికితోడు తన పెళ్లి కుదిర్చిన స్నేహితుడు కిరణ్ సరదాగా చేసిన పని అతన్ని కష్టాల్లోకి నెడుతుంది. ఐనప్పటికీ 'వర్క్ ఫ్రమ్ హటరీమ్' కు పర్మిషన్ తీసుకుని ఒకపక్క వంట, మరోపక్క ఉద్యోగంతో సతమతమవుతూ వుంటాడు. అదేంపట్టని భార్య సౌమ్య భర్త వంట ప్రావీణ్యాన్ని బంధువులకు చేరవేస్తూ, బిజీగా వుంటుంది. వారంతా వీరి కొత్తకాపురాన్ని పరామర్శించే పేరు-తో వచ్చి పోతుండటంతో వారికి మర్యాదలు చేయలేక, మరో వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించలేక ఒత్తడికి లోనవుతాడు. చివరికి సహించి ఉద్యోగానికి రిజైన్ చేసి 'సౌమ్యలక్ష్మి పేరుతో కొత్త స్టార్టప్ని ప్రారంభించి తన ఆనందంతో నాటిక ముగిసి చక్కటి సందేశాన్ని ఇచ్చి అందరి మన్ననలను పొందింది. చివరిలో లాటరీలో నేడు వచ్చిన ప్రేక్షకులకు గెలిచిన వారికి సిఎంఆర్ షాపింగ్ మాల్ స్పాన్సర్ చేయగా గెలిచిన వారికి అందజేయడం జరిగింది. చివరగా అందరూ ప్రసాదాలు తీసుకొని వెళ్లారు. చివరగా కార్య దర్శి మాట్లాడుతూ రేపు సోమవారం 6 5 నిమిషాలకి మొదటి నాటిక చిటికెన వేలు రెండు నాటిక ఎన్ని గంటల 15 నిమిషాలకు నీళ్లు ప్రదర్శింపబడతాయని అందరూ సమయానికే విచ్చేసి ఆనందించి ప్రోత్సహించాలని కోరారు.

## వేణు దత్త సువర్ణలక్ష్మి దాంపత్య వ్రతం

- 50 మంది దంపతులు మంగళప్రదమైన కంకణాలు కట్టుకుని పూజలు చేశారు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు, బిజెపి అగ్రశ్రేణి నాయకుడు మురళీ మనోహర్ జోషి లాంటి ఎందరో ప్రముఖులు భగవాన్ రామదత్త వద్ద ఆశీర్వాదాలు పొందిన
- ఆగస్టు మాసంలో విశాఖలో స్వామివారి ఆశీస్సులతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహణ



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్)** :పాత వెంకోజీపాలెం - హెచ్ బీ కాలనీ రోడ్ లో ఉన్న ఎంవివి ప్రెసిడెన్సీ ఆడిటోరియంలో.. ఆదివారం.. వేణు దత్త సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతం నిర్వహించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ - రాధిక దంపతుల ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు, బిజెపి అగ్రశ్రేణి నాయకుడు మురళీ మనోహర్ జోషి లాంటి ఎందరో ప్రముఖులు ఆశీర్వాదాలు పొందిన భగవాన్ రామదత్త వద్ద శిష్యరికం చేసిన ముగ్గురు గొప్ప వ్యక్తులతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజలందరూ క్షేమంగా ఉండాలనే మంచి సంకల్పం కూడా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తమ దంపతులతో పాటు 50 మంది దంపతులు మంగళప్రదమైన కంకణాలు కట్టుకుని పూజలు చేశారన్నారు. ఇదిలా ఉండగా మే10వ తేదీన హైదరాబాదులోని జడ్చర్ల వద్ద అవదూత భగవాన్ రామదూత స్వామి.. తన తపస్సును భక్తులకు ధారా దత్తం చేస్తారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనే వారికి అన్ని కష్టాలు అడ్డంకులు తొలగిపోతాయని పేర్కొన్నారు.

జడ్చర్లలో అవదూత స్వామివారి ఆశీస్సులను పొందాలని భావించేవారు తనను సంప్రదించాలన్నారు. అంతేకాకుండా ఆగస్టు మాసంలో విశాఖలో స్వామివారి ఆశీస్సులతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

## అంబేద్కర్ కాలనీలో ఘనంగా
## అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**భీమునిపట్నం ఏప్రిల్ 12 నీటి మన దేశమ్ :** మార్కెట్ కమిటీ కమిటీ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తగరపువలస ఎలక్ట్రికల్ ఏఈ బొట్ట రవి మరియు మాజీ రెండో వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు టిడిపి పార్టీ మూడో వార్డ్ అధ్యక్షులు గొలగాని నరేంద్ర లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ బొట్టా రవి మాట్లాడుతూ విభిన్న కులాలు విభిన్న మతాలు గల సువిసాల భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు పిమ్మట స్వర్గీయ ఉంద్రు శ్రీనివాసరావు పార్వతి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో గత సంవత్సరం 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 14 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు అలాగే 30 మంది దళిత మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాలేజీ సూపర్నెంట్ జి అప్పారావు నాయకులు చిల్ల కరుణాకర్ రెడ్డి కనకల అప్పలనాయుడు బోని సన్ని బాబు సియ్యాద్రి రాంబాబు మామిడి శివ మద్దెల తీన్ మూర్తి పారుపల్లి నర్సింగరావు రవ్వ ఈశ్వరరావు బోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి కొండపల్లి



**గజపతినగరం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఇ, సెర్ప్, శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలం లోని లోగిస గ్రామంలో 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా రూ. కోటి 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రహ దారులను ఆయన ప్రారంభిం చారు. ముందుగా ఆయన మహాత్మా జ్యోతిభా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ మహనీయున్ని ఆదర్శంగా తీసుకొని, అతని ఆశయ సాధనకు కృషి చేయాలని పిలునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలను పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యంగా గడచిన రెండు సంవత్సరాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తూ, ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు, ప్రతి పౌరుడు నైతిక బాధ్యత వహించాలని ఆయన కోరారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే అనారోగ్యాల నుండి రక్షణ పొందుతామని తెలిపారు. గ్రామాల్లో కేవలం రోడ్లే కాకుండా, ఎస్.డబ్ల్యూ.పి.సి సెంటర్లు, స్మశాన వాటికల నిర్మాణం వంటి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రైతులకు మేలు చేకూర్చేలా ఈ ఏడాది 'జలధార' అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా గ్రామాల్లోని చెరువుల పూడికతీత పనులు చేపట్టి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పివి గోపాలరాజు, పార్టీ మండల అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

### మహిళా బిల్లుతో పాటు.. సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడ బోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగు తున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభి వృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశ పెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగాచూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్థపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే.. ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్):** 39వ వార్డు, దక్షిణ నియోజకవర్గంలో శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సిఎంఎ జహీర్ అహ్మద్, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతి రావు పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిలోద్ధరణకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త. బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప సంఘసంస్కర్త అని, ఇలాంటి సంఘ సంస్కర్తల జీవిత చరిత్రలు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత విద్యార్థులకు ఉంది అని తెలియ జేశారు.

అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సభ్యులుఖ. ప్రసాదు, ఖ. సతీష్ పాల్గొన్నారు.



**కొయ్యూరు, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్):** .మండల కేంద్రం లో చీడి పాలెం జంక్షన్ వద్ద, కొయ్యూరు ఎస్సై తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఆటోలో 69.600 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దర్ని, అదుపులోకి తీసుకోవడం జరిగిందని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన తమకు అందిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేస్తుండగా బుధ రాళ్ళ వైపు నుంచి వస్తున్న ఆటో లో ప్రత్యేక అర ఏర్పాటు చేసి అందులో 69.600 గ్రాముల గంజాయిని దాచినట్లుగా గుర్తించారు. ఆటోను పోలీసులు ఆపే క్రమంలో అందులో ఇద్దరు వ్యక్తులు పారిపోవడం జరిగిందన్నారు. మరో ఇద్దరు వ్యక్తులపై అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్సై కిషోర్ వర్మ వివరించారు.

ఎవరైనా సంఘవిద్రోహ కార్యక్రమాలకు పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీనివాసరావు తెలిపారు

## షాడో షాటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ నిర్వహణ



**భీమునిపట్నం ఏప్రిల్ 12 నేటి మన దేశమ్** : స్థానిక విద్యాసాగర స్కూల్ లొ షాడో షాటోకాన్ కరాటె అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ నిర్వహించారు మొత్తం 45మంది విద్యార్థిని, విద్యార్డులు పాల్గొన్నారు వీరిలో 31మంది ఉత్తీర్ణులు అయ్యారు వీరిలో 5 ఎల్లో బెల్ట్, 20 ఆరెంజ్ బెల్ట్, 3గ్రీన్ బెల్ట్, 3బ్రౌన్ బెల్ట్ లు, సాధించారు వీరు కిహాన్, కాటా, కుమిటీ, లో ప్రతిభ కనబరిచారు ఈ కార్యక్రమం చీఫ్ కోచ్ ముగడ వెంకటరమణ యాదవ్ పర్యవేక్షణ లో సీనియర్ మాస్టర్స్ యు. నర్సింగ్, ఎస్. అభినవ్, వి. సుశాంక్ నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అక్కరమాని మంగరాజు, బాసర డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎమ్. ఎస్. ఆర్ రెడ్డి విద్యా సాగర స్కూల్ ప్రిన్సిపాల్ కె. శాంతా పాల్గున్నారు వీరు అర్హత సాధించిన విద్యార్థులకు బెల్ట్ లు ప్రశంసా పత్రాలు అందజేశారు..

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే




**గోపాలపట్నం, (నేటి మనదేశమ్) :** సమాజంలోని మూఢ నమ్మకాలు, అంథ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన బడుగు బలహీన వర్గాలకు కొత్త దారి చూపిన మహ నీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.... సామాజిక విప్లవకారుడు భారతదేశంలో సామా జిక సంస్కరణ ఉద్యమానికి బీజం వేసిన మొదటి మహో న్నతుడు పూలే అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సైతం పూలేను తన ఉద్యమ గురువుగా భావించే వారిని పేర్కొన్నారు. స్త్రీ విద్యతోనే సమా జాభి వృద్ధి సాధ్యమని నమ్మి, తన భార్య సావిత్రి బాయి పూలేను మొదటి మహిళా ఉపాధ్యా యురాలిగా తీర్చిదిద్దారని 1848లో బాలికల కోసం పూనాలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం...



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్):** శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జిల్లా అందత్వ నివారణ సంస్థ విశాఖపట్నం వారి సౌజన్యంతో, వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కంటి వైద్య శిబిరంలో అన్ని రకాల కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందించడం జరిగింది. ఞా. కి 150 మంది హాజరు కాగా, 28 మందికి కంటి ఆపరేషన్లకు ఎన్నికయ్యారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవాత్సవ్, 35 వ వార్డు కార్పొరేటర్, విశాఖపట్నం పార్లమెంట్ .D.P. అధికార ప్రతినిధి విల్లూరి. భాస్కరరావు వైద్య శిబిరంలో పాల్గొని, పేషెంట్లకు ఉచితంగా మందులు అందించడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీవత్సవ మాట్లాడుతూ, శంకర్ ఫౌండేషన్ వారు చక్కగా దగ్గరుండి తీసుకువెళ్లి, అన్ని రకాల టెస్టులు మరలా చేసి ఆపరేషన్లు చేయించి , మరలా తీసుకొచ్చి సంస్థ దగ్గరికి దించడం జరుగుతుంది అని, ఇంత మంచి సేవలు అందిస్తున్న సంస్థ వాళ్ళని, శంకర్ ఫౌండేషన్ వైద్య బృందాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, పేషంట్లకు మందులు అందించి, వివేకానంద సంస్థ వారు ప్రజలకు అందుబాటులో ఉచిత ఐ క్యాంపులను నిర్వహించి, మానవ సేవే-మాధవ సేవగా...

ప్రజల సేవలో తరిస్తున్న సంస్థ వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. శ్రీ విశాఖ మెడికల్ సెంటర్ ఎం.డి . గుప్తా వైద్య శిబిరానికి ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరంలో వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ. అప్పారావు, శంకర్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్. రాజు, ఒప్పో మెట్రిస్ట్:ఐ. శాంతి,ఖ. ప్రసన్న, nursing: విజయ కుమారి మొదలైన వారు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన ర్యాలీ



**భీమునిపట్నం ఏప్రిల్ 12 నేటి మన దేశమ్** : భీమిలి మండలం చిప్పాడ లోన దివిస్ కంపెనీ డైరెక్టర్ దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎల్.వి. రమణ మరియు 600 మంది ఉద్యోగులతో కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చీ ఆటిజం అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆటిజం (ఏఎస్‌డి) అనేది ఒక సంక్లిష్టమైన నాడీ సంబంధిత అభివృద్ధి లోపం. దీనికి ఒకే ఒక్క కారణం ఉండదు. ఇది ప్రధానంగా జన్యుపరమైన కారకాలు, మెదడు అభివృద్ధిలో తేడాలు మరియు పర్యావరణ ప్రభావాల కలయిక వల్ల సంభవిస్తుంది. 60-90% కేసులలో జన్యువులు పాత్ర పోషిస్తుండగా, గర్భధారణ సమయంలో ఎదురయ్యే సమస్యలు కూడా ఒక కారణంగా ఉండవచ్చని దివిస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్ ప్రెసిడెంట్ డా. ప్రమోద్ తెలిపారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది బాల్యంలోనే ప్రారంభమయ్యే ఒక మానసిక రుగ్మత. దీనికి రోగ నిర్ధారణ అవసరమని, ఇలాంటి పిల్లలతో పనిచేసే శ్రేయ ఫౌండేషన్ కార్య దర్శులు ఉషా దేవి మరియు సుదీష తెలిపారు. ఆటిజం లక్షణాలను సులభంగా గుర్తించడం ద్వారా, తల్లి దండ్రులు బాధితులకు చిన్నతనం




నుంచే అవసరమైన మద్దతును అందించగలరని, అలాగే సంభా షణ, సామాజిక సంబంధాలలో ఇబ్బందులు, దేనిపైనా ఆసక్తి లేకపోవడం మరియు పునరావృత ప్రవర్తనలతో కూడిన ఆటిజం లేదా ఆస్పెర్గర్ సిండ్రోమ్‌ను ఎదుర్కో వడంలో వారికి అండగా నిలబడగలరని వారు తెలిపారు.

అంతర్జాతీయంగా ఆటిజం మాసంగా గుర్తించబడిన ఏప్రిల్ నెలలో, సమాజంలో ఆటిజంపై అవగాహన కల్పించడం, ఈ సమస్యతో బాధపడుతున్న వారిని సమాజంలో భాగం చేయడం మరియు సానుకూల ఆలోచనలతో ఆమోద భావాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో, ప్రతి సంవత్సరం దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో తాము ఒక అవగాహన ర్యాలీని నిర్వహి స్తున్నట్లు దివిస్ ల్యాబ్స్ జనరల్ మేనేజర్లు వై.ఎస్. కోటేశ్వర రావు మరియు ప్రద్యుమ్న తెలియజేశారు

## జీబీఎస్‌కు విమ్స్‌లో చికిత్స

**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్)** : గులియన్ బారీ సిండ్రోమ్ (జీబీఎస్)తో బాధపడుతు న్న రోగులకు విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నారు. ఈ వ్యాధితో బాధపడుతున్న ఎంతోమంది రోగులు విమ్స్‌లో చేరి కోలుకున్నారు. తాజాగా ఓ మహిళకు సుమారు రూ.8 లక్షలు విలువజేసే అత్యాధునిక వైద్య సేవలను అందించారు.ఇటీవల జీబీఎస్ బారినపడిన 32 ఏళ్ల మహిళ ఆస్పత్రి లో చేరారు. వ్యాధి తీవ్రంగా ఉండడంతో వైద్యులు వెంటనే రూ.15 వేలు విలువజేసే 25 ఐవీఐజీ ఇంజక్షన్లను అందిం చారు. అప్పటికీ మహిళ కోలుకోకపోవడంతో మరో 25 ఇంజక్షన్లు ఇవ్వడంతో క్రమంగా కోలుకుంది. కొన్ని రోజుల చికిత్సలో సదరు మహిళకు రూ.8 లక్షలు విలువజేసే 50 ఇంజక్షన్లు అందించారు. వీటన్నింటినీ ఎన్టీఆర్ వైద్య సేవ లో భాగంగా ఉచితంగా అందించి ప్రాణాలను నిలబె ట్టారు. గత ఏడాది ఈ వ్యాధితో బాధపడుతున్న 18 మందికి ఆస్పత్రిలో వైద్య సేవలు అందించారు. కోలుకున్న రోగులకు ఫిజియోథెరపీ సేవలను అందిస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఐదుగురికి వైద్యమందించారు.

జీబీఎస్ వ్యాధితో బాధపడేవారికి వైద్య సేవలు అందించేందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఇంజక్షన్లను ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉంచుతున్నామని విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు తెలిపారు.

# హెల్త్ టిప్స్

## జస్ట్ ఒక్క టమాటా చాలు మొటిమలు తగ్గడం నుంచి మెరిసే ముఖం వరకు..





టమాటాలు కేవలం వంటగది మాత్రమే పరిమితం కాదు తెలుసా? ఇవి మన చర్మానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి మొటిమల నుంచి నల్ల మచ్చల వరకు ఎన్నో స్కిన్ ప్రాబ్లమ్స్ ను తగ్గించుకోవచ్చు.ప్రతి వంటగదిలో టమాటాలు ఖచ్చితంగా ఉంటాయి. ఈ టమాటాలను మనం ప్రతి కూరలో వేస్తుంటాం. ప్రస్తుతం టమాటా ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో ఇది సామాన్యులకు అందని ద్రాక్షగా మారిపోయింది. ఈ సంగతి పక్కన పెడితే టమాటా మన ఆరోగ్యానికే కాదు అందానికి కూడా సహాయపడుతుంది. అవును టమాటాలను ఉపయోగించి ఎన్నో చర్మ సమస్యలను తగ్గించుకోవచ్చు. స్కిన్ టోన్ ను మెరుగుపర్చుకోవచ్చు. అసలు ఈ టమాటాలు మన చర్మానికి ఎలాంటి మేలు చేస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం..మెరిసే ఛాయటమాటాల్లో విటమిన్ ఎ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అందుకే టమాటాలు మన చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మన చర్మం ప్రకాశవంతంగా, యవ్వనంగా తయారవుతుంది. అంతేకాదు ఇది నల్ల మచ్చలును, పిగ్మెంటేషన్ ను తగ్గిస్తుంది కూడా.మొటిమలు తగ్గుతాయి

టమాటాల్లో సహజ ఆస్ట్రిజెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి రంధ్రాలను బిగించడానికి సహాయ పడతాయి. అలాగే చర్మంలో అదనపు నూనె ఉత్పత్తిని నియంత్రించడానికి తోడ్పడు తుంది. అలాగే మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయ పడతుంది. ఇది మన చర్మాన్ని అందంగా మారుస్తుంది.యాంటీ ఏజింగ్

టమాటాల్లో లైకోపీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇలాంటి టమాటాలు ఫ్రీ రాడికల్స్ తో సమర్థవంతంగా పోరాడుతాయి. ముఖంపై ఉండే సన్నని గీతలు, ముడతలు, అకాల వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. అలాగే మన చర్మం స్థితిస్థాపకతను పున రుద్ధ రిస్తాయి. వడదెబ్బ నుంచి ఉపశమనం

టమాటాల్లో శీతలీకరణ ప్రభావం ఉంటుంది. ఇది వడదెబ్బకు గురైన చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే ఎరుపును తగ్గిస్తుంది. ఇది సూర్యరశ్మి నష్టాన్ని తగ్గించడానికి సహజ నివారణగా పనిచేస్తుంది.స్కిన్ హైడ్రేషన్ టమాటాల్లో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. టమాటాలు మన చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. అలాగే మంచి పోషణను అందిస్తాయి. అంతేకాదు మన చర్మాన్ని తేమగా, మృదువుగా, బొద్దుగా ఉంచుతాయి.

## నెల రోజుల్లో జుట్టు పెరిగే సింపుల్ టిప్?

ఉల్లిపాయ జుట్టు రాలడాన్ని అరికడుతుంది. దీనిలో ఉండే ఘాటైనా సల్ఫర్ జుట్టు పెరగడానికి ఎంతో సహాయపడుతుంది మరియు జుట్టు రాలడాన్ని పూర్తిగా తగ్గిస్తుంది. మూడు పెద్ద ఉల్లిపాయలను తీసుకుని ముక్కలుగా చేయాలి. తరువాత ఈ ముక్కలను నీటిలో వేసి బాగా మరిగించాలి. ఇలా మరిగించిన నీటిని వడకట్టి ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఈ నీటిని రాత్రి పడుకునే ముందు జుట్టుకు పట్టించి మర్దనా చేయాలి. మరుసటి రోజూ ఉదయాన్నే షాంపుతో తలస్నానం చేయాలి. ఇలా రెండు రోజులకు ఒకసారి చేయడం వల్ల జుట్టు బలంగా, ఒత్తుగా పెరుగుతుంది. ఈ చిట్కాను పాటించడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా చాలా తక్కువ ఖర్చులోనే అందమైన, ఆరోగ్యవంతమైన, పొడవాటి జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు సూచి స్తున్నారు. జుట్టు రాలడం, చుండ్రు వంటి జుట్టు సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ చిట్కాను పాటించడం వల్ల చక్కటి ఫలితాలను పొందవచ్చని వారు చెబుతున్నారు.ఉల్లిపాయలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలుచుండ్రును కూడా నివారిస్తాయి. జుట్టు రాలడాన్ని అరికట్టాలన్న, జుట్టు అందంగా, ఆరోగ్యంగా ఉండాలన్న ఉల్లిపాయ రసాన్ని జుట్టుకు పట్టించాలి. ఉల్లిపాయ వాసన మనకు ఇబ్బంది కలిగించిన దీనిని వాడడం మాత్రం మానకూడదు. జుట్టు పెరుగుదలతో పాటు జుట్టు పోషణకు కూడా ఉల్లిపాయ ఎంతో ఉపయోగపడుతుంది. ఈ చిట్కాను పాటించడం వల్ల జుట్టు అందంగా, ఒత్తుగా , బలంగా తయారవుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి జుట్టు పెరిగేలా చేయాలంటే ఈ ఉల్లిపాయ రసాన్ని జుట్టుకు పట్టించాల్సిందే.ఉల్లిపాయ జుట్టు సమస్యలకు దివ్యౌషధంగా పని చేస్తుందని మనలో చాలా మందికి తెలిసి ఉండదు.

## కాలేయం ఆరోగ్యం కోసం ఈ ఆహారాలు తప్పక తీసుకోండి



మానవ శరీరంలో అతి ముఖ్యమైన కాలేయంను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే. మానవ జీవక్రియకు కాలేయం ఎంతో దోహదం చేస్తుంది. కాలేయం ఆరోగ్యంగా ఉంటేనే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది.. లేదంటే మనిషి కులబడి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే కాలాయాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచే పలు ఆహారాలను తీసుకుంటే.. కాలేయంతో పాటు మనమూ ఆరోగ్యంగా ఉంటాం.

బీట్‌రూట్: కాలేయ ఆరోగ్యానికి బీట్ రూట్ ఎంతో మేలు చేస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. వీటితోపాటు బీట్ రూట్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ ఆరోగ్యానికి కాపాడటంతోపాటు పనితీరును మెరుగు పరుస్తాయి.

**క్రూసిఫర్ కూరగాయాలు:** క్రూసిఫర్ కూరగాయాల్లో కాలీఫ్లవర్ కూడా ఒకటి. ఈ కూరగాయలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. అంతేగాక, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ6, విటమిన్ బీ5, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్స్, ఐరన్, కాల్షియం లాంటివి కాలీఫ్లవర్‌లో అధికంగా ఉంటాయి. అందుకే కాలేయం ఆరోగ్యం కోసం దీన్ని తప్పకుండా తినాల్సిందే.


క్యాబేజీలో కూడా పుష్కలంగా పోషకాలుంటాయి. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. క్యాబేజీలో విటమిన్ ఎ, విటమిన్ బీ2, విటమిన్ సీలతోపాటు మెగ్నీషియం, కాల్షియం, పాస్పరస్, ఐరన్, సోడియం, పోటాషియం, సల్ఫర్లు అధికాంగా ఉంటాయి. కాబట్టి కాలేయం ఆరోగ్యానికి క్యాబేజీ కూడా అవసరమే.

## వెక్కిళ్లు తగ్గట్లేదా.. ఈ పద్ధతులు పాటించండి



లవెక్కిళ్లు రావడం సహజమే. సాధారణంగా ఇవి కొంత సమయం ఉండి, తర్వాత అవే తగ్గిపోతాయి. కానీ కొందరిలో వెంటనే తగ్గకుండా ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయి. ఇలాంటప్పుడు ఒక గ్లాస్ నీటిలో చెంచా యాలకుల పొడి వేసి మరిగించి, ఆ నీటిని చల్లార్చి తాగితే వెక్కిళ్లు తగ్గుతాయి. టీ స్పూన్ చక్కెర నోట్లో వేసుకుని నెమ్మదిగా చప్పరించినా వెక్కిళ్లు తగ్గుతాయి. అల్లం ముక్కను నమిలి తింటే, అల్లంలోని ఔషధ గుణాల వల్ల వెక్కిళ్లు తగ్గుతాయి.


## జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందా?



డ్రైఫ్రూట్స్ తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా జీడిపప్పు వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగు తుందని కొందరు నమ్మకం. జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందనే దాంట్లో ఏమాత్రం నిజం లేదు. జీడిపప్పు ఖచ్చితంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీడిపప్పులో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, ఫాస్పరస్, మెగ్నీ షియం, జింక్, థయామిన్, విటమిన్ బి6, విటమిన్ కె, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. జీడిపప్పు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉండడంతో పాటు


కాళ్ల నొప్పులు దూరమవుతాయి. జీడిపప్పు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. వయసుతో పాటు వచ్చే ముడతలను తగ్గిస్తుంది.

## నెయ్యి తింటే బరువు పెరుగుతారా? తగ్గుతారా?



నెయ్యి తింటే బరువు పెరుగుతారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసుకోవాలి. నెయ్యి తింటే బరువు పెరుగుతారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసు కోవాలి. నెయ్యిలోని కొవ్వు పదార్థాలు మనకు మేలు చేస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

నెయ్యిని రోజూ తీసుకుంటే అల్సర్, జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం దక్కుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. ఉదయం పరిగడుపున నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్ధకం సమస్య ఉండదు. ఆకలి మందగించిన వారు ఉదయాన్నే పరిగడుపున నెయ్యి తినడం వల్ల ఆకలి బాగా పెరుగుతుంది. నెయ్యి రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతమవుతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి. నెయ్యిలో ఉండే కన్జుగేటెడ్ లినోలిక్ యాసిడ్.. కేన్సర్, మధుమేహం రాకుండా కాపాడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ నెయ్యి పనిచేస్తుంది. హృదయం పనితీరును మెరుగుపరుస్తుంది. తక్షణ శక్తిని ఇస్తుంది కూడా.




## ఎముకల ఆరోగ్యం దెబ్బతీసే కారణాలివే.!



ఎముకల ఆరోగ్యాన్ని కొన్ని విషయాలు దెబ్బ తీస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. కదలకుండా ఎక్కువ సేపు ఒకే దగ్గర కూర్చోవడం, పడుకోవడం వల్ల ఎముకలు బలహీన పడతాయి. వ్యాయామం చేయకపోయినా బోన్స్ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఫుడ్ సమయానికి తీసుకోకపోవడం, సూర్యరశ్మి తగలకపోవడం వంటి కారణాలతో ఎముకల దెబ్బతింటాయి. రోజూ 1000 నుంచి 1200 మి.గ్రా కాల్షియం ఉన్న ఆహారం తీసుకోవాలి. పాలు, గుడ్లు తినాలంటున్నారు.

## అధికంగా ఆవలింతలు వస్తున్నాయా?



సాధారణంగా నిద్రపోయే ముందు లేదా అలసటగా అనిపించినపుడు ఆవలింత వస్తుంది. అలా కాకుండా మరికొన్ని సందర్భాల్లోనూ ఆవలింతలు వస్తాయి. మగతగా ఉండటం, విసుగు అనిపించడం లేదా అలసటగా ఉన్నప్పుడు, నిద్ర లేమి, దీర్ఘకాలికమైన ఒత్తిడి, డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు, నీరసంగా ఉన్నప్పుడు ఆవలింతలు వస్తాయి. ఆవలింతలు తగ్గడానికి రోజూ సరైన నిద్ర అవసరం. మధ్యాహ్నం అతిగా నిద్రపోవడం నివారించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

## ఆంధ్ర మాత అనేక రుచులు



పుల్లని రుచితో.. పలు పోషకాలతో తులతూగే ఆకుకూర గోంగూర. ఇది ఆంధ్రమాతగా వెలుగొందుతోంది. దీని శాస్త్రీయ నామం హైబిస్కస్ కన్నాబినస్. దీనిలో ఐరన్, విటమిన్లు, ఫోలిక్ యాసిడ్, యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వంటకాలలో గోంగూర పులిహోర, పప్పు, రోటి పచ్చడి, నిలువ పచ్చడి, తాలింపు కూర.. మనకెంతో ఇష్టమైన రకాలుగా ఉండేవి. ప్రస్తుతం మటన్, రొయ్యలు, చికెన్‌లతో నాన్‌వెజ్ కాంబినేషన్‌లోనే కాక పనీర్, పాస్తాలతో కలిపిన వంటల్లో వ్యాపార పరంగానూ, ఇళ్ళలో స్వయంగానూ ప్రాధాన్యత సంతరించుకుంది. మరి ఈ వెరైటీ గోంగూర రుచులను ఎలా చేయాలో తెలుసుకుందాం..

బోటీతో.. : కావలసినవి : గోంగూర - 150




గ్రా, బోటీ - 1/2 కేజీ, నూనె - 1/4 కప్పు, కరివేపాకు, పచ్చిమిర్చి చీలికలు - 4, ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి పేస్ట్ -స్పూను, ఉప్పు- తగినంత, కారం-2 స్పూన్లు, ధనియాలపొడి- 2 స్పూన్లు, చింతపండు గుజ్జు- 4 స్పూన్లు, గరంమసాల - 2 స్పూన్లు, కొత్తిమీర-కొద్దిగా.

తయారీ : బోటీ మాంసాన్ని ముందుగా ఉప్పు, పసుపు వేసి ఉడికించాలి. బాండీలో నూనె వేడిచేసి కరివేపాకు, పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి దోరగా వేయించాలి. ఇప్పుడు అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి, పచ్చి వాసన పోయేవరకు వేయించాలి. దీనిలో పసుపు, కారం, ధనియాల పొడి వేసి బాగా వేయించాలి. తర్వాత శుభ్రం చేసిన గోంగూర, ఉప్పు వేసి, ఆకు మెత్తబడేంత వరకూ వేయించాలి. దానిలో చింతపండు రసం, ఉడికించిన బోటీ వేసి ఐదు నిమిషాలు తిప్పుతూ వేయించాలి. తర్వాత పెద్ద గ్లాసు నీళు ్పోయాలి. ఈ నీరు ఇగిరి పోయేంత వరకూ మీడియం ఫ్లేంమీద ఉడికించాలి. కూర పొడిగా అయిన తర్వాత గరం మసాలా, కొత్తిమీర వేసి బాగా కలిపి కూరను దింపేయాలి. అంతే గోంగూర బోటీ మసాల ఘుమఘుమల కూర రెడీ.

పచ్చడి .. : కావలసినవి : గోంగూర - 1/4 కేజీ, నువ్వులు - 50 గ్రా, మెంతులు-స్పూను,




ఆవాలు - స్పూను, ఎండుమిర్చి -20, చింతపండు - 4 రెబ్బలు, నూనె - 3/4 కప్పు, పచ్చిమిర్చి - 4, ఉప్పు - తగినంత, పసుపు - 1/4 స్పూను తయారీ : నువ్వులు దోరగా వేయించి, చల్లారిన తర్వాత బరకగా మిక్సీ పట్టుకోవాలి. అదే బాండీలో స్పూను నూనె వేడిచేసి మెంతులు, ఆవాలు, ఎండుమిర్చి వేసి దోరగా వేగనివ్వాలి. ఇవి కూడా చల్లారిన తర్వాత చింతపండుతో కలిపి మెత్తగా మిక్సీ పట్టి రెండింటినీ పక్కనుంచుకోవాలి.

బాండీలో నూనె వేడిచేసి శుభ్రం చేసిన ముదురు ఎర్ర గోంగూర, పసుపు, ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు ఒకదాని తర్వాత ఒకటి వేయాలి. నూనె కూర నుంచి విడివడే వరకూ దీన్ని వేయించి, స్టౌ ఆఫ్ చేయాలి. దీనికి ముందుగా తయారు చేసి పెట్టుకున్న ఆవాలు ఎండుమిర్చి కారం, నువ్వులపొడి వేసి, బాగా కలపాలి. అంతే నోరూరించే నువ్వుల గోంగూర పచ్చడి రెడీ. ఈ పచ్చడి ఇరవై రోజులపాటు తాజాగా ఉంటుంది.

పులిహోర.. తయారీ : కుక్కర్‌లో కడిగిన బియ్యం, నీళ్ళు, పసుపు, కొంచెం నూనె వేసి రెండు విజిల్స్ వచ్చేవరకూ హై ఫ్లేం మీద ఉంచి, తర్వాత సిమ్‌లో పెట్టి ఒక విజిల్ రాగానే స్టౌ ఆఫ్ చేయాలి. ప్రెజర్ అయ్యాక అన్నాన్ని బయటకు తీసి ఆరనివ్వాలి.



# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



**మాధవధార, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** వ్యాపారుల మోసాల పట్ల వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలని వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎస్.రామానుజ స్వామి చెప్పారు. మురళీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటించకుండా పలు సంస్థలు, వాపార వర్గాలు ప్రజల నుంచి అక్రమంగా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తూ సొమ్ము చేసు కుంటున్నాయని తెలిపారు. తమ సంస్థ ప్రారంభించినప్పటి నుంచి వినియోగదారుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఏ వస్తువు కొన్నా బిల్లు తీసుకోకపోవడం వ్యాపారాలకు అనుకూలంగా మారిందన్నారు. బిల్లు ఇవ్వకపోతే ఆయా వ్యాపార సంస్థలు ప్రభుత్వానికి జిఎస్‌టి ఎగ్గొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీనిపై ప్రజలను చైతన్యం చేసేందుకు ఎన్నో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు.

పలువురు వినియోగదారులకు న్యాయ సహాయం చేసినట్లు వెల్లడించారు. సేవా రంగంలో మంచి గుర్తింపు పొందిన తమ సంస్థ ఎపి వైస్ చైర్మన్ డాక్టర్ గారా సత్యనారాయణ గోవాలో డాక్టరేట్ తీసుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గారా సత్యనారాయణ, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ మార్టిన్ ఫేరీరా, సౌత్ ఇండియన్ వైస్ చైర్మన్ డాక్టర్ రజనీకాంత్, సౌత్ ఇండియా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి.దేముడు, అనకాపల్లి జిల్లా చైర్మన్ డాక్టర్ శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హోమియోతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఆయుష్ అధికారి ఉత్తమ్‌రాజ్ రాణా**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, దీర్ఘకాలంగా బాధించే మొండి వ్యాధులను సైతం హోమియోపతి వైద్యంతో సమూలంగా నయం చేయవచ్చని జిల్లా ఆయుష్ వైద్యాధికారి ఉత్తమ్‌రాజ్ రాణా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ హోమియో వైద్యశాల, పొన్నా డ ఆసుపత్రిలో హోమియోపతి పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఉత్తమ్‌రాజ్ మాట్లా డుతూ.. జిల్లాలో 16 ప్రభుత్వ హోమియో వైద్యశాలల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తొలుత హానిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మురళీధర్, సిబ్బంది చంద్ర శేఖరరావు, రామకృష్ణ, రోజ్‌మేరీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నైట్ ఫుడ్ కోర్టు కార్మికుల భిక్షాటన




**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 17 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్న నైట్ ఫుడ్ కోర్టు కార్మికులు శుక్రవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ పార్క్ వద్ద తిరిగి నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలంటూ జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు భిక్షాటన చేపట్టారు. పది రోజుల్లో నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తామని జివిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఏడు నెలలు కావస్తున్నా నెరవేర లేదన్నారు. ఉపాధి లేక ఆకలితో ఉంటూ, ఇంటి అద్దెలు చెల్లించలేక, పిల్లలను చదివిం చుకోలేక, వైద్యం చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సుప్రీం కోర్టు తీర్పును సైతం అధికారులు ధిక్కరిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో విశాఖ జిల్లా తోపుడుబండ్లు, చిల్లర వర్తకుల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అంగుడి సింహాచలం, కె.శ్రీకాంత్, దుంగ శ్రీను, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి



**పాలకొండ, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** పీలేరుకు చెందిన న్యాయవాది పూజారి ఎల్లప్పను దుండగులు అతి దారు ణంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మునిస్వామి, ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి అల్లన శివాదాస్, ఎన్ని ప్రకాష్, మరిచర్ల జగన్మోహనరావు, మాట్లా డుతూ దేశంలో రోజురోజుకూ న్యాయవాదు లపై భౌతికదాడులు పెరగడం ప్రజా స్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై కక్షలు పెంచుకుని హత్యలకు పాల్పడడం దారుణమన్నారు. తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి న్యాయ వాదుల రక్షణ చట్టాన్ని తెచ్చినట్లుగానే ఆంధ్ర ప్రదేశ్‌లోనూ రాబోయే క్యాబినెట్ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుని చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఉత్తరవల్లి మురళీమెహన రావు, కృష్ణారావు, శామ్యూల్, గాంధీ, కనపక సూర్యప్రకాష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# గిరిజనోత్పతులకు మద్దతు ధర కల్పించాలి

**- ఉపాధి హామీ నిర్వీర్యం కాకుండా చూడాలి - గృహనిర్మాణాలు చేపట్టాలి - గిరిజనులు ర్యాలీ, ఐటిడిఎ వద్ద ధర్నా**





**మన్యం జిల్లా (విజయనగరం) ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** మారుమూల గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి వందలాదిమంది గిరిజనులు భారీ ర్యాలీగా ఐటిడిఎకు చేరుకొని ప్రధాన గేటు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె.రామస్వామి, సహాయ కార్యదర్శి కె.సీతారాం, సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి మాట్లాడారు. చింతపండు, జీడి పిక్కల మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు. జీడిపిక్కలు కిలో రూ.200కి కొనుగోలు చేయాలని, చింతపండు కిలో వంద రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అటవీ ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయాలని, దళారీల నుంచి గిరిజన రైతులను కాపాడాలని కోరారు. అకాల వర్షాల కారణంగా జీడి పంట నష్టానికి గురైనందున పంట నష్టానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో గల 8 మండలాల్లో 68వేల ఎకరాల్లో జీడి రైతులు పండించే పరిస్థితి ఉందని కాబట్టి ఇప్పటికైనా అకాల వర్షాల నష్టపోయిన జీడి పంటను అధికారులు పరిశీలించాలని కోరారు.

గిరిజన గ్రామాల్లో ఉపాధి కూలీలు పని చేసే చోట పేస్ యాప్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, పనిచేసే చోట మౌలిక వసతులు కల్పించాలని, జలజీవన్ మిషన్ పనులు పూర్తిచేసి గిరిజన గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, అన్ని గిరిజన గ్రామాలకు డోలిమోతలు లేకున్నా రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పిఎం జన్మాన్ గృహ నిర్మాణం కింద రూ.5లక్షలు ఇల్లు కట్టుకున్న గిరిజన రైతులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కుక్కిడి పంచాయితీ సర్పంచ్ చామంతి, కోరంగి ప్రకాశరావు, గిరిజన సంఘం నాయకులు హెచ్.బలరాం, ప్రకాశరావు, ఆడిట్ శంకర్రావు, సన్యాసిరావు లక్ష్మణరావు, మధు, రామారావు, బాబురావు, సుందర్ రావు, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# నేలరాలిన మామిడి

**- వడగళ్ల దెబ్బతో తీవ్ర నష్టం - లబోదిబోమంటున్న రైతులు**



**విజయనగరం, ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్) :** జిల్లాలో అకాల వర్షాలు మామిడి రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షాలతో పాటు వీస్తున్న ఈదురుగాలులకు మామిడిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల్లో నాలుగు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వర్షం, ఈదురుగాలులకు మామిడి కాయలు రాలిపోయి రైతులు నష్టాలకు గురయ్యారు. ఈనెల 6న తెర్లాం, బాడంగి మండలాల్లో గాలివానకు 50 ఎకరాల్లో పంట నష్టం ఏర్పడగా, 7న రామభద్రపురం మండలంలో కురిసిన గాలివానకు 20 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. గురువారం విజయనగరం మండ లం పరిధిలో 38 ఎకరాల్లో మామిడిపంట నేలరాలింది. ఈ లెక్కన చూసుకుంటే జిల్లా వ్యాప్తంగా 108 ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. పంట చివరి దశలో ఇలా నేలకొరడంతో మామిడి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షంతో పాటు వడగళ్ల వాన పడడంతో మామిడి పంటకు తీవ్రనష్టం కలిగిందని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. విజయనగరం మండలంలోని సారిక, గుండాలపేట, కోరుకొండ, కోరుకొండ పాలెం, జొన్నవలస గ్రామాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంది.కలెక్టర్, రసాలు, సువర్ణరేఖ రకం మామిడికాయలు ఎక్కువగా నేలరాలి పోయాయి. అంతేకాకుండా వడగళ్ల వర్షంతో కాయలపై మచ్చలు వచ్చి పురుగుబట్టి మూడు నాలుగు రోజుల్లో కాయ రాలిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో 35,539.37 హెక్టార్లలో మామిడి పంట సాగవుతోంది.. ఇప్పటికే జిల్లాలో పూత వచ్చిన సమయంలో నవంబర్‌లో ముంత తుపాను ప్రభావంతో మామిడి పూత ఆలస్యంగా మొదటి దశలో తక్కువగా వచ్చింది. రెండవ దశలో ఎక్కువ పూత వచ్చినప్పటికీ మంచు ప్రభావంతో ఎక్కువ మొత్తంలో మామిడి పూత మాడిపోయింది. దీంతో 80 శాతం రావలసిన కాయ 40 శాతానికే పరిమితమైంది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా వడగళ్ల దెబ్బకు మామిడికాయలు రాలిపోవడంతో రైతులు లబోదిబో మంటు న్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదు కోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

**వడగళ్లతో తీవ్ర నష్టం వాటిల్లింది**

శుక్రవారం కురిసిన గాలి వర్షానికి మామిడి పంట అధిక మొత్తంలో రాలిపోయింది. వర్షంతో పాటు వడగాళ్లు పడడంతో ఆ ప్రభా వం చెట్టుకున్న కాయపై పడి మచ్చలు ఏర్పడి పురుగు ఏర్పడే ప్రమాదం ఉంది. దీంతో మరింత నష్టం కలుగుతుంది. ఈ ఏడాది కాపు కాయడమే అంతంత మాత్రంగా ఉంది. ఇప్పుడు రాలిపోయిన కాయలే కాకుండా ఇంకా రెండు మూడు రోజుల్లో చెట్టును ఉన్న కాయలు కూడా రాలిపోయే అవకాశం ఉంది.

జగ్గారావు మామిడిరైతు, గుండాలపేట

# జలధార అమల్లో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

**కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా జలసిరిని పెంచాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో భూగర్భ జల మట్టాన్ని గణనీయంగా పెంచడం, గరిష్ట ఉపరితల నీటితో జలవనరులన్నీ కలకలలాడేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా పూర్తి చేయడం ద్వారా జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు. జలవనరులు, డ్వామా, నీటిపారుదల శాఖల అధికారులు, తాహశీల్దార్లు, ఎంపిడిఒలతో కలెక్ట రేట్‌లో శుక్రవారం సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు చేయాల్సిన విధులను కలెక్టర్ నిర్దేశించారు. జలధార-జలహారతి పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. అంచనా విలువ రూ.10లక్షలు లోపు పనులకు ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, పైబడిన పనులను ఇరిగేషన్ ఏఈలు మంజూరు చేస్తారని చెప్పారు. చెరువులు, సాగునీటి కాలువల్లో పూడిక తీయడం, గట్లను బలోపేతం చేయడం, క్యాచ్‌మెంట్ ప్రాంతం నుంచి నీరుపోయే మార్గాలను పునరుద్ధరిం చడం, అడ్డంకులను తొలగించడం, భూగర్భ జల మట్టాన్ని పెంచే కట్టడాల నిర్మాణం తదితర పనులను ప్రతిపాదించాలని సూచించారు. చెరువుల్లోకి నీరు పోయే మార్గాల్లో ఉన్న అడ్డంకులను తొలగించడానికి ఎలాంటి చర్యలకైనా వెనుకాడవద్దని తాహసీల్దార్లను ఆదేశించారు. చివరి ఎకరం వరకు సాగు నీరందేలా, ఉపాధిహామీ పథకం ద్వారా తోటపల్లి కాలువలో వెంటనే పూడికతీత పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల సుమారు 2.5 లక్షల మందికి లబ్ధిచేకూరుతుందని చెప్పారు. అలాగే జిల్లాలో ఉన్న 8059 చిన్ననీటి చెరువులతోపాటు, 7,162 పిఆర్ చెరువులన్నిటినీ పూడికతీసి, గట్లను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఏప్రిల్‌లోనే 49 లక్షల మేన్‌డేస్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జలధార పనులను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, డ్వామా పీడీ ఎస్.శారదాదేవి, తోటపల్లి ఎస్ఇ స్వర్ణకుమార్, ఇరిగేషన్ ఇఇ వెంకటరమణ, ఆర్‌డిఒ సుధాసాగర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలి**

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వాటన్నింటినీ సరిదిద్ది తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవిన్యూ అధికారులను అదేశించారు. కలెక్టరేట్‌లో క్రవారం సమావేశం నిర్వహించి రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ పై రెవిన్యూ అధికారులతో సమీక్షిం చారు. మే లేదా జూన్ నెలలో జిల్లా లో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నందున ఈ ప్రక్రియ ను సక్రమంగా పూర్తి చేసి సిద్ధం చేయాలని తెలిపారు. రికార్డు లు సరిదిద్దే అవకాశం ప్రభుత్వం కల్పించినందున తప్పులు సరిదిద్ది రికార్డులు శుద్ధికరణ పూర్తి చేయాలన్నారు.

జనవరి నుంచి ఏప్రిల్ 30వరకు గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరిగిందని, మే నెలకు 8 గ్రామాలలో, జూన్ నెలలో 30 గ్రామాలలో పాసు పుస్తకాలు పంపిణీ లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. గతంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో అవసరమైన మ్యుటేషన్ లు, సబ్ డివిజన్, ఫారం 8 జారీ, జాయింట్ ఎల్‌బిఎం సమస్యలు పరిష్కరించి వాటన్నింటినీ సరిదిద్ది తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణకు పంపించి పంపిణీ పూర్తి చేయా లని కలెక్టర్ తెలిపారు.


సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, ఆర్‌డిఒలు, తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# 23 వరకు 'పోషణ్ పక్వాడా' ఉత్సవాలు




**విజయనగరం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** జిల్లాలో ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు 8వ ఎడిషన్ 'పోషణ్ పక్వాడ' (పోషణ మాసోత్సవాలు) అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న పిల్లల మేధో వికాసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఏడాది "జీవితం తొలి ఆరేళ్లలో మెదడు అభివద్ధిని పెంచడం అనే ప్రధాన అంశంపై ఈ కార్యక్రమాలు దృష్టి సారించనున్నాయి. ముఖ్యంగా పిల్లల పోషణ, సంరక్షణలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంచడంపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పక్షం రోజుల పాటు వివిధ థీమ్‌ల ఆధారంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు 'సుపోషిత్ జనని- స్వస్థ్ శిశు' పేరిట కమ్యూనిటీ మీటింగులు నిర్వహిస్తారని తెలిపారు. తండ్రుల కోసం 'సూపర్ డాడ్' రెసిపీ పోటీలు నిర్వహించి, పిల్లలకు అందించే అనుబంధ ఆహారం తయారీలో వారికి శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ప్యాకెట్ ఫుడ్స్ వల్ల కలిగే అనర్థాలపై "నుక్కడ్ నాటక్" (వీధి నాటకాలు) ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

## ఆ కమెడియన్ కోసం వెతుకుతున్న మెగా ఫ్యాన్స్




జనాలను నవ్వించడం కోసం సెలబ్రెటీల వ్యక్తిగత జీవితాల్లోకి దూరితే.. పరిణామాలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఈ ఉదంతం ఉదాహరణ. హైదరాబాద్‌కు చెందిన స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికాల.. ఇటీవల ఒక షోలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారమే రేపాయి. మెగా బ్రదర్ నాగబాబు తనయురాలైన కొణిదెల నిహారిక.. విడాకులు తీసుకునే సందర్భంలో, తమ కుటుంబంలో డైవర్స్ తీసుకోవడంలో ఎంతో అనుభవమున్న పవన్ కళ్యాణ్ సలహా తీసుకున్నట్లు చెబుతూ ఒక షోలో కామెడీ పండించడానికి ట్రై చేశాడు అనుదీప్.

అతడి కామెంట్స్ చూస్తే ఎవ్వరికైనా టూమచ్ అనిపించక మానవు. నవ్వించడం కోసం మరీ ఈ స్థాయికి దిగజారిపోవాలా అంటూ అనుదీప్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇక మెగా ఫ్యాన్స్ అయితే ఈ వీడియోలు చూసి తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో అనుదీప్‌ను ఆటాడేసుకుంటున్నారు అభిమానులు. ఐతే ఆన్ లైన్ ట్రోలింగ్‌తో సరిపెట్టకుండా.. కొందరు అభిమానులు అనుదీప్ స్టాండప్ కామెడీ షోలు నిర్వహించే చోటుకు వెళ్లిపోయారు. అనుదీప్ ది స్ట్రీట్ కామెడీ క్లబ్‌లో షోలు చేస్తుంటాడని తెలుసుకుని అక్కడికి.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉడే మెగా అభిమానుల గ్యాంగ్ వెళ్లింది. అక్కడో కమెడియన్ షో చేస్తుంటే ఆడిటోరియంలోకి వెళ్లి.. అనుదీప్ కోసం ఆరా తీసింది. అతను రాలేదని తెలిసి ఫ్యాన్స్ తనపై బూతుల వర్షం కురిపించారు. పద్ధతిగా కామెడీలు చేసుకోకుండా పర్సనల్స్‌లోకి వస్తారా అంటూ అభిమానులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుదీప్ ఇక్కడికి రావాలని అరుస్తూ అతణ్ని బండ బూతులు తిట్టారు. అభిమానుల అగ్రహం చూస్తుంటే.. అనుదీప్ దొరికితే వీళ్లేం చేస్తారో అనిపించకుండా ఉండదు. అనుదీప్ వ్యాఖ్యల విషయంలో అభ్యంతరాలుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, కేసులు పెట్టాలని సూచించగా.. ముందు అతను బయటికి వస్తే తన సంగతి చూస్తామంటూ అభిమానులు హెచ్చరించారు.

## సర్దార్ 2 ఎందుకు రావడం లేదు




తెలుగులోనూ మంచి గుర్తింపు ఉన్న తమిళ నటుడు కార్తీ ఫిల్మోగ్రఫీలో సర్దార్ సినిమాది ప్రత్యేక స్థానం. నాలుగేళ్ళ క్రితం 2022లో వచ్చిన మొదటి భాగం కోలీవుడ్ లో సూపర్ హిట్ కాగా టాలీవుడ్ లో కమర్షియల్ గా వర్కౌట్ అయ్యింది. ఇందులో రెండు షేడ్స్ లో కార్తీ ఇచ్చిన పెర్ఫార్మన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పటి నుంచే దీనికి సీక్వెల్ కావాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దర్శకుడు మిత్రన్ దానికి అనుగుణంగా ఓపెన్ క్లైమాక్స్ పెట్టి పార్ట్ 2కి లీడ్ ఇచ్చి వదిలేశారు. కట్ చేస్తే మొన్నటి ఏడాదే సర్దార్ 2 షూటింగ్ మొదలైపోయి దాదాపు ఫినిషింగ్ స్టేజికి వచ్చేసింది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే 2025 దీపావళికి రిలీజ్ కావాల్సి ఉంది. కానీ జరగలేదు. మార్చిలో మైసూర్ లో ఒక ఫైట్ షూట్ చేస్తుండగా కార్తీ కాలికి గాయం తగిలి బ్రేక్ వేశారు. తర్వాత స్టంట్ మ్యాన్ ఏలుమలై ఒక ఛేజ్ తీస్తుండగా చనిపోవడంతో మళ్ళీ బ్రేక్ పడింది. ఇలా రకరకాల వాయిదాలు తీసుకుంటూ సర్దార్ 2 వార్తల్లో నలుగుతూనే ఉంది. ఇప్పుడు కూడా క్లారిటీ లేదు. మాళవిక మోహనన్, ఆషిక రంగనాథ్ హీరోయిన్లు నటించిన ఈ స్పై డ్రామాలో ఎస్జె సూర్య మెయిన్ విలన్ గా నటించారు. అజర్ బైజాన్, బ్యాంకాక్, కజకస్తాన్ లాంటి ప్రాంతాల్లో భారీ ఎత్తున యాక్షన్ ఎపిసోడ్లు తీశారు. ఇంతా జరిగి రిలీజ్ విషయంలో ఏర్పడ్డ సందిగ్ధత ఫ్యాన్స్ ని కలవరపెడుతోంది. ఖైదీ 2 మీద ఎంత క్రేజ్ ఉందో దానికి మిన్నగా సర్దార్ 2 వచ్చిందని, కానీ ప్రొడక్షన్ ఇష్యూస్ ని సరిగా హ్యాండిల్ చేయకపోవడం వల్ల లేట్ అవుతోందని చెన్నై టాక్. అన్నయ్య సూర్యతో క్లాష్ కాకుండా సర్దార్ 2 విడుదలని ప్లాన్ చేస్తున్నారు. సూర్య రెండు కొత్త రిలీజులు వీరభద్రుడు, విశ్వనాథ్ అండ్ సన్స్ కేవలం మూడు నెలల గ్యాప్ లో థియేటర్లలో అడుగు పెట్టనున్నాయి. ఆ తర్వాతే కార్తీ సర్దార్ 2 రంగంలోకి దిగుతుంది. కార్తీ భారీ కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. అన్నగారు వస్తారు దారుణంగా డిజాస్టర్ కావడం ఊహించలేకపోయాడు. క్యామియో చేసిన కంగువ కూడా పోయింది. సో ఇప్పుడు ఆశలన్నీ సర్దార్ 2 మీదే ఉన్నాయి. అవి తీరాలనే ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## ఎన్టీఆర్ నీల్ ఏం ఇవ్వబోతున్నారు



మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు రానుంది. అభిమానులు మాములు ఎగ్జైట్ మెంట్ తో లేరు. ఏదో స్పెషల్ కంటెంట్ వస్తుందని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా టీజర్ లాంటిది వదిలితే సోషల్ మీడియా షేక్ అయిపోతుందని వాళ్ళ నమ్మకం. కానీ ఇన్ సైడ్ టాక్ ప్రకారం తారక్ బర్త్ డేకి ఎలాంటి వీడియో రాకపోవచ్చు. టైటిల్ రివీల్ లేదా ఒక పవర్ ఫుల్ పోస్టర్ లాంటిది వదిలి అక్కడితో సర్దుకోమనొచ్చని వినికిడి. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇది జరిగితే ఫ్యాన్స్ నిరాశ పడతారు. ఎందుకంటే అసలు సినిమా విడుదలే జూన్ లో ఉంటుందని గతంలో ప్రకటించారు. అలాంటిది ఇప్పుడు కనీసం టీజర్ ఇవ్వకపోవడం అంటే ప్లానింగ్ లోపమనే తెలుస్తుంది. అయితే జోర్డాన్ లో షూట్ చేస్తున్నప్పుడు కలిగిన అవాంతరాలు, టోవినో థామస్ తప్పుకున్నాక మరో ఆర్టిస్టుని రీ ప్లేస్ చేయడంలో జరిగిన ఆలస్యం లాంటి కారణాలు ఎప్పటికప్పుడు స్పీడ్ బ్రేకర్స్ లా మారిపోయాయి. అందుకే ఈ తిప్పలు. సో ఎందుకైనా మంచిది ఫ్యాన్స్ అన్నింటికీ ప్రిపేరయ్యి ఉండటం మంచిది. ఈ లెక్కన సినిమా రిలీజ్ ఎప్పుడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ మాత్రం తనను ఒత్తిడి చేయొద్దని, డెడ్ లైన్స్ పెట్టుకుని చేయడం తన పద్ధతి కాదని ముందే తేల్చి చెప్పడంతో మైత్రి మేకర్స్ సైతం ఏం చెప్పలేకపోతున్నారని టాక్. ఇలా అయితే దసరా దీపావళి కూడా మిస్ అయ్యేలా ఉంది. 2027 సంక్రాంతి అనుకుంటే మాత్రం పోటీ రసవత్తరంగా మారుతుంది. డ్రాగన్ టైటిల్ లాక్ చేశారా లేదానేది కూడా ఇంకా ఖరారు చేయలేదు. ఆల్రెడీ ఈ పేరుతో గత ఏడాది ప్రదీప్ రంగనాథన్ సినిమా వచ్చింది కాబట్టి వేరే పేరు కోసం నీల్ తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు సమాచారం. మూవీలో తారక్ పేరునే పెట్టాలనే ప్రతిపాదనని సీరియస్ గా చూస్తున్నారట. మరి మే 20కి అది క్లారిటీ ఇస్తారో లేదో చూడాలి. దేవర తర్వాత ఏడాదికి పైగా గ్యాప్ రావడం, వార్ 2 డిజాస్టర్ కావడం లాంటివి జరగడంతో అభిమానుల ఆశలన్నీ నీల్ మీదే ఉన్నాయి.




## అఖిల్ అభిమానులు ఈసారి ఒప్పుకోరు



షూటింగ్ ఆలస్యాలు, రిలీజ్ వాయిదాల తర్వాత ఎట్టకేలకు జూన్ 26 విడుదల తేదీని లెనిన్ లాక్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఒకేసారి మే నుంచి అంత దూరం వెళ్లిపోవడం అభిమానులు ఇష్టం లేకపోయినా బెస్ట్ అవుట్ ఫుట్ వస్తే చాలులెమ్మని సైలెంట్ అయ్యారు. కాకపోతే పోస్ట్ పోన్ కారణంగా పెద్దిని చూపించడమే అంతగా సింక్ కాలేదు. ఇదిలా ఉండగా పెద్ది కొత్త డేట్ మీద యూనిట్ మల్లగుల్లాలు పడుతోంది. రెండు ఆప్షన్లు సీరియస్ గా పరిశీలిస్తున్నారట. మొదటిది జూన్ 4. అదే రోజు యష్ టాక్సిక్ వస్తోంది. మాట మీద ఉంటుందా లేదానే దాని మీద ఇంకా క్లారిటీ లేదు. అఫీషియల్ గా అయితే ప్రకటించారు. నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రస్తుతం బోలెడు సమస్యలు ఎదురుకుంటోంది. జన నాయకుడు సెన్సారే పెద్ద తలనెప్పి అనుకుంటే హెచ్డి క్వాలిటీతో మూవీ పైరసీ కావడం కోలీవుడ్ లోనే కాదు మొత్తం అన్ని పరిశ్రమల్లో కలకలం రేపింది. సో ఇవన్నీ దాటుకుని జన నాయకుడు రిలీజ్ చేసి ఆపై టాక్సిక్ పనులు చూడాల్సి ఉంటుంది. బెంగళూరు టాక్ ప్రకారం టాక్సిక్ ఈసారి చెప్పిన తేదీకి వస్తుంది. అదే జరిగిన పక్షంలో పెద్ది జూన్ 25 లేదా 26 ఎంచుకోవాలి. కానీ ఆల్రెడీ లెనిన్ ఉన్నాడు కాబట్టి పెద్ది జూలైకు వెళ్లే ఆలోచన చేస్తుందా అంటే అనుమానమే. లేదూ మాకు అదే తేదీ కావాలంటే అఖిల్ తప్పుకోవాల్సి ఉంటుంది. రామ్ చరణ్, మైత్రి మేకర్స్ తో లెనిన్ నిర్మాతలు నాగార్జున, నాగవంశీకున్న సత్సంబంధాలు చూసుకుంటే రెండు పరస్పరం క్లాష్ కావడం అసాధ్యమనే చెప్పాలి. పైగా లెనిన్ సోలోగా రావడం ఉత్తమం. కంటెంట్ ఎంత బాగున్నా కాంపిటీషన్ లో కాకుండా ఒంటరిగా వస్తే ఓపెనింగ్స్ తో పాటు మంచి రెవిన్యూ చూడొచ్చు. పెద్ది వస్తుందో రాదో అనే అపనమ్మకంతో లెనిన్ ధైర్యంగా జూన్ 26 వేసేసుకుంది. ఒకవేళ మార్చుకోవాల్సి వస్తే మాత్రం అఖిల్ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఫైర్ కావడం ఖాయం. మురళకిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన లెనిన్ లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ కాగా తమన్ సంగీతం సమాకూరుస్తున్నారు.



# బిజినెస్ న్యూస్



## ఈ ఏడాది 25 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం: TCS వెల్లడి





ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) 25 వేలమంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రముఖ ఐటీ సేవల సంస్థ టీసీఎస్ వెల్లడించింది. డిమాండ్‌ను బట్టి మరింత మందిని నియమించుకుంటామని తెలిపింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ 44 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం కల్పించింది. ప్రైవేటు సెక్టార్‌లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థగా నిలిచింది. ఈ మేరకు టీసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు మాట్లాడారు. ఇతర కంపెనీల నుంచి ఉద్యోగులను నియమించుకునే విషయంలో కంపెనీ తన విధానంలో ఏమైనా మార్పులు చేసిందా? అని ప్రశ్నించగా.. సాధారణంగా ఒక ఫ్రెషర్‌కి ట్రైనింగ్ ఇచ్చి అతడు పూర్తి స్థాయి ఉద్యోగిగా అందుబాటులోకి రావడానికి 9 నెలల సమయం పడుతుందన్నారు. అదే ఇతర కంపెనీ ఉద్యోగి అయితే వెంటనే అందుబాటులోకి వస్తారన్నారు. వ్యాపార అవసరాలను బట్టి నియామక వ్యూహాలు మారుతూ ఉంటాయని కృతి వాసన్ పేర్కొన్నారు. గడిచిన మూడేళ్లలో కనీసం 40 వేలు, అంతకంటే ఎక్కువ మంది ఫ్రెషర్లను కంపెనీ నియమించుకుంటూ వచ్చిందని పేర్కొన్నారు.

లేఆఫ్‌లపై..

2025-26 ఆర్థిక సంవత్సరంలో 12 వేల మంది ఉద్యోగులను టీసీఎస్ తొలగించిన సంగతి తెలిసిందే. మరో రౌండ్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందా? అని ప్రశ్నించగా.. కంపెనీలో మెరుగైన పనితీరు కనబరిచినంత వరకు కెరీర్‌కు ఇబ్బంది లేదని పేర్కొన్నారు. గతేడాది కోతలకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణమన్న వాదనలను ఈ సందర్భంగా తోసిపుచ్చారు. తొలగించిన ఉద్యోగులు చాలా మంది సీనియర్ లెవల్‌కు చెందిన వారని తెలిపారు.

## వజ్రాలకు పెరుగుతున్న డిమాండ్



దేశీయంగా సహజసిద్ధమైన వజ్రాభరణాల మార్కెట్ గణనీయంగా విస్తరిస్తోంది. 2030 నాటికి ఇది రూ. 1.50 లక్షల కోట్లకు చేరనుంది. పటిష్టమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, మారుతున్న వినియోగదారుల అభిరుచులు ఇందుకు దోహదపడనున్నాయి. డిబీర్స్ గ్రూప్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి భారత్‌లో నేచురల్ డైమండ్ జ్యుయలరీ మార్కెట్ భారీ వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని రిపోర్ట్ పేర్కొంది. డైమండ్స్ అనేవి వివాహంలాంటి సంప్రదాయ సందర్భాలకే పరిమితం కాకుండా రోజువారీ ధరించేందుకు కొనుగోలు చేసే ఉత్పత్తుల కేటగిరీలోకి చేరుతున్నాయని వివరించింది. మహిళల్లో ఆర్థిక స్వాతంత్రం పెరుగుతుండటం, జనరేషన్ జెడ్, మిలీనియల్స్ ఆకాంక్షలు ఇందుకు తోడ్పడుతున్నాయి. ఈ వర్గం వాటా మొత్తం మార్కెట్ విలువలో 86 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. వజ్రాలకు డిమాండ్ కేవలం మెట్రోల్లోనే కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు కూడా గణనీయంగా కనిపిస్తోంది. వ్యక్తిగత ఆదాయాలు పెరిగే కొద్దీ కొత్త తరం వినియోగదారులు సిసలైన, అరుదైన, సహజసిద్ధమైన వజ్రాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని డిబీర్స్ గ్రూప్ గ్లోబల్ ఎస్‌వీపీ శ్వేతా హరిత్ తెలిపారు.

## డీజిల్, ఏటీఎఫ్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ పెంపు



డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై ఆయిల్ కంపెనీలకు వచ్చే అసాధారణ లాభాల మీద పన్నులను (విండ్‌ఫాల్ ట్యాక్స్) కేంద్రం పెంచింది. దీనితో ఇది డీజిల్‌పై లీటరుకు రూ. 21.50 నుంచి రూ. 55.5కి, విమాన ఇంధనం ఏటీఎఫ్‌పై లీటరుకు రూ. 29.5 నుంచి రూ. 42కి పెరిగింది. ప్రస్తుతం పెట్రోల్ ఎగుమతులపై ఎలాంటి సుంకాలు లేవు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశీయంగా ఇంధన లభ్యతను పెంచేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల హెచ్చుతగ్గులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్నులను క్రమపద్ధతిలో సవరిస్తూ వస్తోంది. దేశీయ చమురు ఉత్పత్తిదారులు అంతర్జాతీయ ధరల పెరుగుదల వల్ల పొందే అదనపు ప్రయోజనాలను నియంత్రించడమే ఈ పన్ను ప్రధాన ఉద్దేశం. ఈ పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాకు అదనపు ఆదాయం సమకూరడమే కాకుండా, దేశీయ రిఫైనరీలు తమ ఉత్పత్తులను విదేశాలకు తరలించకుండా స్థానిక మార్కెట్ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా చేస్తుంది.

## బెంజ్ కీలక నిర్ణయం: నాలుగు మోడల్స్‌కు గుడ్‌బై!




ప్రముఖ వాహన తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్.. ఇండియన్ మార్కెట్ నుంచి A-క్లాస్ సెడాH, EQA, EQB, EQE SUVలను నిలిపివేసింది. కంపెనీ ఈ నాలుగు మోడళ్లను తన అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా తొలగించింది. మెర్సిడెస్ బెంజ్.. కొత్త ప్రీమియం కార్లను దేశీయ విఫణిలో లాంచ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న నాలుగు మోడల్స్ నిలిపివేసింది. కాగా సంస్థ ఏప్రిల్ 24న మూడవతరం సీఎల్ఏ కారును లాంచ్ చేయనుంది. మార్చి 2021లో ప్రారంభమైన ఏ-క్లాస్ లిమౌసిన్, గతంలో భారతదేశంలో అత్యంత సరసమైన మెర్సిడెస్-బెంజ్‌గా ఉండేది, దీని ధరలు రూ. 44.46 లక్షల నుంచి రూ. 45.92 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉండేవి. దాని ఉత్పత్తి నిలిపివే యడంతో, ఇప్పుడు GLA SUV ఈ స్థానంలోకి చేరనుంది. ఈ కారు ధరలు సుమారు రూ. 51.80 లక్షల నుంచి రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది. దీన్నిబట్టి చూస్తే బెంజ్ కారు ప్రారంభ ధర పెరిగినట్లు స్పష్టమవుతోంది. జీఎల్ఏ కారుకు ఎలక్ట్రిక్ ప్రతిరూపంగా నిలిచిన EQA, భారతదేశంలో మెర్సిడెస్-బెంజ్ యొక్క అత్యంత సరసమైన బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం, దీని ప్రారంభ ధర సుమారు రూ. 66 లక్షలు. మెర్సిడెస్ బెంజ్ లాంచ్ చేయనున్న కొత్త ఎలక్ట్రిక్ కారు జూూ జుం 800-వోల్ట్ ఎలక్ట్రికల్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇది భారతదేశంలో లాంచ్ కానున్న దీని ఎంట్రీ-లెవల్ 85నెఔష్ట్ర 250ం వెర్షన్, ఔూ సైకిల్ ప్రకారం.. సుమారుగా 792 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. వెనుక భాగంలో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ 272 హార్స్ పవర్ ఉత్పత్తి చేస్తుంది, దీనివల్ల సీఎల్ఏ ా 250ం కేవలం 6.7 సెకన్లలో పూర్తిగా ఆగి ఉన్న స్థితి నుండి 100 కిమీ/గం వేగాన్ని అందుకోగలదు.

## సంపాదనంతా నీళ్లలా ఖర్చయిపోతున్నదా..

### అయితే ఈ మనీ సేవింగ్ టిప్స్ మీ కోసమే..!

మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి




తెలియదు. అందుకే అతిగా ఖర్చు చేస్తారు. అలా అనవసరపు ఖర్చు చేయడంవల్ల చేతిలో డబ్బు నిలువదు. అత్యవసర పరిస్థితులు ఎదరైనప్పుడు చేతిలో డబ్బులు లేకపోతే అవస్థలు పడాల్సి వస్తుంది. అలాంటి అవస్థలు తప్పాలంటే సంపాదించిన దానిలో నెలకు కనీసం 1% నుంచి 5% అయినా సేవ్ చేయాలని నిపుణులు చెబుతున్నారు. మరి మనీని ఎలా సేవ్ చేయాలో ఇప్పుడు చూద్దామా..?

కార్డులకు దూరం

ఈ రోజుల్లో డెబిట్, క్రెడిట్ కార్డులు, ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఆన్‌లైన్ చెల్లింపులు పెరుగుతున్నాయి. చాలామంది నగదుకు బదులుగా వాటినే ఉపయోగించేందుకు ఇష్టపడుతున్నారు. అయితే కార్డులను ఉపయోగించడంవల్ల మీరు సాధారణం కంటే ఎక్కువ డబ్బును ఖర్చు చేస్తారని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మీ కార్డులో నుంచి ఎంత డబ్బు బయటకు వెళ్తుందో పట్టించుకోరని, అతిగా ఖర్చు చేసి తిరిగి చెల్లించాల్సి వచ్చినప్పుడు బాధపడాల్సి వస్తుందని చెబుతున్నారు. కాబట్టి కార్డులకు బదులుగా నగదును ఖర్చులకు వాడితే భయంతో తక్కువ ఖర్చు చేస్తారని అంటున్నారు.

# మహాత్మా జ్యోతిరావ్ పూలేకు ప్రధాని, రాష్ట్రపతి నివాళులు



న్యూఢిల్లీ : సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్‌పూలే 200వ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములు నివాళులర్పించారు. శనివారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీతో కలిసి పార్లమెంటు ప్రాంగణంలోని ప్రేరణా స్థల్ వద్ద మహాత్మా జ్యోతారావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ నివాళి కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, జెపి నడ్డా, మాజీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌లు పాల్గొన్నారు. కాగా,

ఈ సందర్భంగా 'సమానత్వం, న్యాయం, విద్య అనే ఆదర్శాలకు తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నాను. ఆయన మహిళలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో మార్గదర్శకుడు. అతని కృషి వల్ల, విద్య సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. ఈ సంవత్సరం మనం ఆయన 200వ జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్నాము. సామాజిక ప్రగతి సాధనలో ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆశిస్తున్నాము' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో ప్రధాని మోడీ మాట్లాడటం గమనార్హం.

# మా చమురు కోసం నౌకల క్యూ : ట్రంప్



వాషింగ్టన్ : హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయటంతో చమురు కోసం అనేక దేశాలు అమెరికాకు వస్తున్నాయని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. చమురు, ఇరాన్‌తో యుద్ధం తదితర అంశాలపై శనివారం ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. అమెరికా చమురు కోసం ఖాళీ చమురు ట్యాంకర్ నౌకలు వరుస కట్టాయని చమురు మార్కెట్ పరిశోధకుడు రోరీ జాన్సన్ చేసిన ట్వీట్‌కు ట్రంప్ స్పందించారు. రష్యా, సౌదీ అరేబియాల వద్ద ఉన్న నిల్వలను కలిపినా అమెరికా వద్ద ఉన్నంత చమురు లేదన్నారు. హోర్ముజ్‌ను ఇరాన్ మూసివేసి చమురు సరఫరాను అడ్డుకున్నా అమెరికా అందుకు ప్రత్యామ్నాయం చూపగలదని చెప్పారు.

# ఆర్టెమిస్ మిషన్ విజయవంతం

- సురక్షితంగా సముద్ర జలాల్లోకి ల్యాండ్ అయిన ఓరియాన్
-సురక్షితంగా వ్యోమగాముల బృందం -చంద్రునిపైకి ప్రయోగాల్లో కీలక అడుగు



వాషింగ్టన్ : దాదాపు అర్ధ శతాబ్ద కాలం తర్వాత చంద్రునికి అత్యంత దగ్గరగా వెళ్ళిన ఆర్టెమిస్ మిషన్ 10రోజుల యాత్ర విజయవంతంగా పూర్తయింది. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున 5.37గంటలకు కాలిఫోర్నియా సమీపంలోని పసిఫిక్ మహా సముద్రంలోని శాన్‌డియాగో తీరంలో ఓరియాన్ కాప్స్యూల్ 'ఇంటిగ్రిటీ' సురక్షితంగా ల్యాండ్ అయింది. దీంతో ఓరియాన్ వ్యోమనౌకలో చంద్రుడిని విజయవంతంగా చుట్టేసిన వ్యోమగాములు కమాండర్ రీడ్ వైజ్‌మన్, పైలట్ విక్టర్ గ్రోవర్, మిషన్ స్పెషలిస్ట్‌లు క్రిస్టినా కోచ్, జెరెమి హాన్సెన్‌లతో కూడిన బృందాన్ని నాసా, నేవీ బృందాలు సురక్షితంగా బయటకు తీశాయి. గతంలో మానవులు ఎవరూ వెళ్ళనంత దూరం అంతరిక్షంలోకి వెళ్ళివచ్చిన ఈ నలుగురు వ్యోమ గాములు సురక్షితంగా, ఆరోగ్యంగా వున్నారని నాసా ప్రకటించింది. చంద్రుడిని విజయవంతంగా చుట్టేసి వచ్చిన వీరు మొత్తంగా 11లక్షల కిలో మీటర్లు ప్రయాణించారు. భవిష్యత్తుల్లో చంద్రునిపైకి దిగే దిశగా జరిగే ప్రయోగాలకు ఇదొక కీలకమైన అడుగు కానుంది. గంటకు 40వేల కిలోమీటర్ల వేగంతో ఓరియాన్ తిరిగి భూ కక్ష్యలోకి ప్రవేశించే ప్రక్రియ చాలా ప్రమాదకరమైనది, భూ వాతావరణం లోకి ప్రవేశించే సమయంలో తీవ్రమైన రాపిడులు కారణంగా చెలరేగా అధిక ఉష్ణోగ్రతలు పెచ్చ రిల్లుతాయి. ఓరియాన్ ఉష్ణ కవచం ఆ వేడిమిని విజయవంతంగా తట్టుకుని నిలిచింది. ఆ దశను విజయవంతంగా అధిగమించడంపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అయితే ఓరియాన్ విజయ వంతంగా ఆ దశను అధిగమించి పారాచూట్ల సాయంతో సముద్ర జలాల్లో ల్యాండ్ అయింది.

## యుద్ధంతో సాధించలేనివన్నీ డిమాండ్ చేశారు

# అమెరికాపై మండిపడ్డ ఇరాన్



అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అయితే, అమెరికా చేసిన.. అర్థం లేని డిమాండ్లే ఈ చర్చలు విఫలమవడానికి కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని వారు ప్రస్తావించారని పేర్కొంది. ప్రజల జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం.. తమ ప్రతినిధి బృందం 21గంటల పాటు చర్చలు జరిపిందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. ఒప్పందం చేసుకునేందుకు.. ఇరాన్ ప్రతినిధులు అన్నిరకాలుగా చొరవ తీసుకున్నట్లు తెలిపింది. కానీ, యూఎస్ అర్థంలేని డిమాండ్లు చర్చల విఫలానికి కారణ మయ్యాయని ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని అమెరికా చర్చల్లో ప్రతిపాదించిందని ఘనాలోని ఇరాన్ రాయ బార కార్యాలయం పేర్కొంది. తాము వాటన్నింటినీ గట్టిగా తిరస్కరించినట్లు తెలిపింది. హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో చేసేది లేక.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వట్టి చేతులతో వెళ్లిపోయారని వ్యాఖ్యానించింది. పరువు నిలుపుకోవడానికి వారికి మరో మార్గం ఏదీ మిగల్లేదని ఎద్దేవా చేసింది. ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ..

ఇరుదేశాల మధ్య అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. కానీ, రెండు కీలక విషయాలాపై విభేదాలు రావడంతో ఒప్పందం కుదరలేదన్నారు. ఆ రెండు విషయాలు ఏంటనేది ఆయన స్పష్టం చేయలేదు. అయితే, హర్మూజ్ జలసంధి, ఇరాన్ అణుహక్కులపై నెలకొన్న ప్రతిష్ఠంభన కారణంగానే ఇవి విఫలమైనట్లు ఆ దేశ మీడియా పేర్కొంది.

## 'హర్మూజ్' దాటిన

# అమెరికా యుద్ధనౌకలు?



పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు కొనసాగిస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన రెండు యుద్ధనౌకలు హర్మూజ్ జలసంధిని దాటినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వచ్చాయి. ఒకవేళ ఇదే నిజమైతే.. ఇరాన్‌తోయుద్ధం మొదలైన తర్వాత అమెరికా నౌకలు హర్మూజ్‌ను దాటడం ఇదే తొలిసారి. ఈ జలసంధిని తెరిచే ప్రయత్నం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటన చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్‌ను తెరిచే ప్రయత్నం చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. చైనా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలకు సాయం చేస్తున్నామన్నారు. స్వతహాగా ఈ పనిచేసే ధైర్యం ఆయా దేశాలకు లేదని విమర్శించారు. అత్యంత కీలకమైన ఈ జలసంధిలో ఇరాన్ అమర్చిన మందుపాతరలతో (సీమైన్స్) ముప్పు ఉందన్నారు. అయినప్పటికీ, ఈ యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోతోందని ఉద్ఘాటించారు. మరోవైపు, హర్మూజ్‌ని అమెరికా యుద్ధ నౌకలు దాటినట్లు వస్తున్న వార్తలపై ఇరాన్ మీడియా స్పందించింది.

### ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయి : నెతన్యాహు

అలెప్పో: ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని నెతన్యాహు ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రత్యక్ష శాంతి చర్చలు ప్రారంభించేందుకు లెబనాన్ ఇటీవలి వారాల్లో వివిధ పక్షాలతో సంప్రదింపులు జరిపిందని కూడా నెతన్యాహు వెల్లడించారు. పోరాటం ఇంకా ముగియలేదని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. "వారు మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నారు, ఇప్పుడు మేము వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాము," అని ఇరాన్ మరియు దాని మిత్రదేశాల ప్రకటనలను ఉద్దేశిస్తూ నెతన్యాహు వ్యాఖ్యానించారు. ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నం చేసిన యురేనియంను తొలగించాలని కూడా నెతన్యాహు డిమాండ్ చేశారు. చర్చలకు ముందస్తు షరతుగా హిజ్బు ల్లాను నిరా యుధపరచాలని, ఈ ఒప్పందం తర తరాలుగా నిలిచి ఉండే నిజమైన శాంతి ఒప్పందంగా ఉండాలని డిమాండ్ చేశారు.



# ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?

- ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు
- లెబనాన్ విషయంలో అస్పష్టత





ఇస్లామాబాద్ : అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని,చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి. ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు 'అల్‌జజీర' వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరిచినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది. ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీక రించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు. మరోవైపు చర్చలు జరుగుతున్న సమయంలో కూడా ఇజ్రాయల్ లెబనాన్‌పైకాల్పులు కొనసాగించింది.

# దగ్గుమందు సిరప్‌ల నిషేధం..

## ఐదేళ్లలోపు వినియోగం వద్దు



చిన్న పిల్లలకు వాడే దగ్గు మందులపై కఠిన నిబంధనలు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. రెండేళ్ల లోపు పిల్లలకు దగ్గు మందుల్లో సిరప్‌లను ప్రిస్క్రిప్షన్‌లో రాయకుండా నిషేధం విధించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతిపాదిస్తోంది. ఐదేళ్లలోపు పిల్లలకూ వాడకుండా నిరోధించే చర్యలు చేపట్టాలని యోచిస్తున్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ) విడుదల చేసిన నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎఫ్‌ఐ) 2026 ముసాయిదాలో భాగంగా ఈ చర్యలు చేపట్టే వీలుంది. గతేడాది నాసిరకం దగ్గుమందు సిరప్‌ల కారణంగా పలువురు మరణించిన, నేపథ్యంలో వీటిని ప్రిస్క్రైబ్ చేసే నిబంధనలను సవరించే అవకాశం ఉంది. రెండేళ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు మందులను సిరప్ రూపంలో ప్రిస్క్రైబ్ లేదా పంపిణీ చేయరాదని ప్రతిపాదిస్తున్నారు. అయిదేళ్లలోపు పిల్లలకు కూడా అత్యంత జాగ్రత్తగా, క్లినికల్ మదింపు చేయకుండా వీటిని సిఫారసు చేయరాదు. దగ్గు నివారణకు ఉపయోగపడే లిక్విడ్ ఓరల్ ఫార్ములేషన్స్‌లో డైఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ), ఇథిలీన్ గ్లైకాల్(ఈజీ) వంటి హానికర పారిశ్రామిక రసాయనాలు ఉన్నట్లు తేలడంతో, సిరప్‌ల తయారీలో నిబంధనలను కఠినతరం చేసే దిశగా ఐపీసీ అడుగులేస్తోంది.

ఫార్మా కంపెనీల బాధ్యత ఇదీ.. : దగ్గుమందుల్లో మలినాలు రాకుండా తయారీదార్లు ఫార్మాకోపియల్ గ్రేడ్ సాల్వెంట్లనే వినియోగించాలి. రిజిస్టర్డ్ లేబొరేటరీల్లో ముడిపదార్థాలు, తుది ఉత్పత్తులను బ్యాచ్‌ల వారీగా పరీక్షలు జరిపి, సవివర రికార్డులను నిర్వహించాలి. ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ వంటి పరిశ్రమ సంఘాలు ఈ ముసాయిదాను సమీక్షించి, తమ స్పందన తెలుపుతాయి.

నిపుణులు ఏమంటున్నారంటే..

దగ్గుమందుగా వినియోగిస్తున్న సిరప్‌ల వల్ల చిన్న పిల్లల్లో పరిమిత థెరప్యూటిక్ ప్రయోజనమే ఉంటుందని నిపుణులు అంటున్నారు. దగ్గు అనేది ఒక సహజమైన రక్షణ ప్రతిచర్య అని.. ఈ లక్షణాలను అణచివేయడం కంటే, అందుకు కారణాలపై దృష్టిసారించడం మంచిదని వైద్యులు అంటున్నారు. సిరప్‌లకు బదులుగా హైడ్రేషన్, సెలైన్ డ్రాప్స్, తేనె (ఏడాది వయసుపైన పిల్లలకు) వంటివి సిఫారసు చేయొచ్చని అంటున్నారు.

# ధనిక, పేద దేశాల మధ్య పెరుగుతున్న అంతరం

- ఇరాన్ యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చీకట్లోకి
- ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి



న్యూయార్క్ : ధనిక, పేద దేశాల మధ్య అంతరం మరింతగా పెరుగుపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. గత సంవత్సరం అనేక దేశాలు అంగీకరించిన తీర్మానాలు అమలుకాలేదని, ముఖ్యంగా ప్రధాన ప్రపంచ ఆర్థిక సంస్థలను సంస్కరించడం, బలోపేతం వంటివి నెరవేరని వాగ్దానాలుగా మిగిలిపోయాయని ఈ నివేదిక పేర్కొంది. న్యూయార్క్‌లోని యుఎన్ కార్యాలయంలో శనివారం ఆ మేరకు రూపొందించిన నివేదికను విడుదల చేశారు. గత జూన్‌లో స్పెయిన్‌లోని సెవిల్లేలో ఆమోదించిన 2030 నాటికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి, అంతరాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ప్రణాళికను అంచనా వేస్తూ ఈ నివేదిక విడుదల చేశారు. ట్రంప్ విధిం చిన సుంకాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని నివేదిక పేర్కొంది. ప్రపంచంలోని అత్యంత పేద దేశాల నుండి ఎగుమతులపై సగటు సుంకాలు 2025లో 9 శాతం నుండి 28 శాతంకి పెరిగాయని, చైనా మినహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు, సగటు సుంకాలు 2శాతం నుండి 19శాతంకి పెరిగాయని నివేదిక తెలిపింది. నివేదిక విడుదల సందర్భంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల అండర్ సెక్రటరీ జనరల్ లీ జున్‌హువా మాట్లాడుతూ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిధులు ఆకర్షించడంలో ఎదురయ్యే ఇబ్బందులను మరింత పెంచుతున్నాయని తెలిపారు. "ఇది అంతర్జాతీయ సహకారానికి అత్యంత ప్రమాదకరమైన సమయం, ఎందుకంటే భౌగోళిక రాజకీయ, ఆర్థిక సంబం ధాలు, ఆర్థిక విధానాలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి" అని ఆయన అన్నారు. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా మాట్లాడుతూ, ఇరాన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత చీకటిమయం చేసిందన్నారు. 2025లో 25 పేద దేశాలకు ధనిక దేశాలు అందించే సహాయాన్ని తగ్గించాయని, 2024 నుండి మొత్తం 23 శాతం క్షీణతకు దారితీసిందని, ఇది రికార్డు స్థాయిలో అతిపెద్ద తగ్గింపు అని లీ జున్‌హువా చెప్పారు. ముఖ్యంగా అమెరికా 59 శాతం నిధులను నిలిపేసిందని తెలిపారు. అయితే 2026లో 5.8 శాతం అదనంగా తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది..

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మాట్లాడుతూ ఐఎంఎఫ్ ధనిక దేశాలకు ప్రయోజనం చేకూర్చిందని, పేద దేశాలకు కాదని, ప్రపంచ బ్యాంక్ తన లక్ష్యంలో విఫలమైందని, ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో డజన్ల కొద్దీ దేశాలను తీవ్ర రుణభారంలో ముంచెత్తిందన్నారు. ఆర్థిక సంస్థలు నిర్ణయం తీసుకోవడంలో అమెరికా, దాని యూరో పియన్ మిత్రదేశాలు ఆధిపత్యం చెలాయించాయని, దాంతో అభివృద్ధి చెందుతున్న దేశాలు నిరాశ చెందాయని తెలిపారు.

# వాషింగ్టన్‌లో భారీ విజయతోరణం



వాషింగ్టన్: అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో భారీ విజయ తోరణాన్ని నిర్మించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికను అమెరికా ప్రభుత్వానికి చెందిన యూఎస్ కమిషన్ ఆన్ ఫైన్ ఆర్ట్స్ శుక్రవారం విడుదల చేసింది. అమెరికా స్వాతంత్ర్యం పొంది 250 ఏళ్లవుతున్న సందర్భంగా ఈ భారీ నిర్మాణాన్ని తలపెట్టారు. తోరణంపై న్యూయార్క్‌లోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ చేతిలో ఉన్నట్లుగా కాగడా, కిరీటంతో కూడిన 250 అడుగుల (76.2 మీటర్ల) ఎత్తైన రెక్కల విగ్రహాన్ని వాషింగ్టన్ డీసీలో నిర్మిస్తారు. దీనికి ఇరువైపులా రెండు గద్దలు, నాలుగు సింహాల విగ్రహాలు ఉంటాయి. అన్ని విగ్రహాలకు బంగారు పూత వేస్తారు. ఈ తోరణం తూర్పు భాగంలో లింకన్ మెమోరియల్, పశ్చిమ భాగంలో ఆర్లింగ్టన్ జాతీయ శ్మశానవాటిక ఉంటాయి. కొత్త నిర్మాణం పూర్తయితే 99 అడుగుల (30.2 మీటర్ల) ఎత్తులో ఉన్న లింకన్ మెమోరియల్ దీనికన్నా చిన్నదిగా కనిపిస్తుంది.

# ప్రజా ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

## - వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు - వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్






**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 12 :** పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రాష్ట్రంలో వైద్య రంగం గత రెండేళ్లలో అద్భుతమైన వృద్ధిని సాధించిందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం విశాఖపట్నంలోని చెస్ట్ అండ్ కమ్యూనికబుల్ డిసీజెస్ ఆసుపత్రిలో ఎండో బ్రాంకియల్ అల్ట్రా సౌండ్ మెషీన్ (వఎబం)తో వాటర్ ఫౌంటెన్ ల తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఈ అల్ట్రా సౌండ్ మిషన్ మొదటిదని, దీనివల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గడిచిన రెండేళ్లలో ఆసుపత్రుల్లో ఓపి మరియు ఐపి (IP) సేవలు గణనీయంగా పెరిగాయన్నారు. ఈ చెస్ట్ ఆసుపత్రి లో 2023లో 35,000గా ఉన్న ఓపి సేవలు 2025 నాటికి 45,000కు చేరుకున్నాయని, మేజర్ సర్జరీల సంఖ్య 359 నుండి 649కి పెరగడం డాక్టర్ లు ,సిబ్బంది అంకితభావానికి నిదర్శనం అని అన్నారు.

దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామని, కర్నూలు, విశాఖపట్నం, కడప మరియు గుంటూరులలో అత్యాధునిక క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,

వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కాకినాడ మరియు అనంతపురంలో కూడా కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్లను పూర్తి చేసి క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా కృషి చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ (NTR వైద్య సేవ) కింద నిధులను భారీగా పెంచడం జరిగిందని. గతంలో 6 లక్షల రూపాయలుగా ఉన్న చెల్లింపులు ఇప్పుడు 3 కోట్ల 76 లక్షలకు పెరిగాయన్నారు. దీనిని బట్టి ప్రభుత్వ ఆసుపత్రుల పై, డాక్టర్ల పై ప్రజల లో నమ్మకం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు రోజులకు ఒక కొత్త డయాలసిస్ మిషన్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. డయాలసిస్ మిషన్ల సంఖ్యను 550 నుండి 725కు పెంచి కిడ్నీ బాధితులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. త్వరలోనే ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించేలా 'యూనివర్సల్ హెల్త్ స్కీమ్'ను అమలు చేయబోతున్నా మని, ఇంతటి భారీ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ పరికరాన్ని సమకూర్చిన ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో విశాఖపట్నం ఆదర్శంగా నిలవాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కొత్త పరికరం ద్వారా పల్మనరీ మెడిసిన్ విభాగంలో విశాఖ మరో మైలురాయిని సాధించిందన్నారు.ఈ సదుపాయాన్ని సమర్థవంతంగా వినియోగించి, అధిక సంఖ్యలో పరీక్షలు, చికిత్సలు నిర్వహించి, ఉత్తమ పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, సిఎస్ఆర్ (CSR) ద్వారా మరిన్ని వనరులను సమీకరించి ఆసుపత్రుల్లో అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు జిల్లా పరిపాలన కృషి చేస్తుందని తెలిపారు. ఇందుకోసం వైద్యులు, సంబంధిత సంస్థలు తమ అవసరాల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగ స్వామ్యాల ద్వారా విశాఖపట్నాన్ని గ్లోబల్ నగరంగా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీ= వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్,రవి కుమార్ ,డా. పుల్లారావు,చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండ్ సునీల్ కుమార్,ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, ఐవీనా డా.జగదీశ్వరరావు, డా.రమేష్,ఇతర వైద్య నిపుణులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపుదారులకు, గృహ యజమానులకు

## రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన గొప్ప సదవకాశం..



**- 2026 మార్చి 31 వరకు ఉన్న ఆస్తిపన్ను బకాయిలు పై 50 శాతం వడ్డీ మాఫీ ను పొడిగిస్తూ 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంలో చెల్లించుకునే సదవకాశం.**

**- 2026-27 ఆర్థిక సంవత్సరము యొక్క ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు అవకాశం.**

**- -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.**

**విశాఖపట్నం ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** ఆస్తి పన్ను చెల్లింపుదారులకు, గృహ యజ మానులకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప సదవకాశాలను కల్పించిందని, 2026 మార్చి 31 వరకు ఉన్న ఆస్తిపన్ను బకాయిలు పై 50 శాతం వడ్డీ మాఫీ ను పొడిగిస్తూ 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించుకునే మరొక అవకాశాన్ని కల్పించిందని, అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు ను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని, ఈ సదవకాశాలను మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ఆస్తిపన్ను దారులు, గృహ యజమానులు తప్పకుండా వినియోగించుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ వివరిస్తూ..,మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులకు / ఆస్తిపన్ను చెల్లింపుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తేది 31.03.2026 లోగా ఆస్తిపన్ను బకాయిలు ఏక మొత్తము ఒకేసారి చెల్లించిన వారికి 50 శాతం వడ్డీను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం నగర ప్రజలకు విదితమేనని , ఈ సదవకాశం వినియోగించుకొన లేకపోయిన ఆస్తిపన్ను చెల్లింపుదారులకు మరొకసారి ఈ అవకాశం కల్పిస్తూ, సదరు గడువు తేది 30.04.2026 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం మెమో నెం. 3161714/సి2/2026 యం.ఎ.డయు.డి. (సి2) డిపార్టుమెంటు, తేది 01.04.2026 ద్వారా ఉత్తర్వులు జారీచేసి యున్నారన్నారు.. కావున, ఆస్తిపన్ను బకాయిదారులు అందరూ ఈ సదవకాశం వినియోగించుకొని జి.వి.యం.సి.కి చెల్లించవలసిన ఇంటిపన్ను , ఖాళీ స్థలాల పన్ను బకాయిలు తేది 30.04.2026 లోగా చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీ లబ్ధిని పొంద వలసినదిగా కోరడమైనదన్నారు . అలాగే ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ల చట్టం 1955, సెక్షన్ 264 (3) అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ప్రస్తుత ఆర్థిక సంవత్సరము నకు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30 లోగా చెల్లించిన వారికి 5 శాతం రిబేటు ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించినదని, కావున ఆస్తిపన్ను చెల్లింపుదారులు, గృహ యజమానులు 2026-27 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా తేది 01.04.2026 నుండి తేది 31.03.2027 వరకు గల సంవత్సర కాలమునకు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను 2026 ఏప్రిల్ 30వ తేదీలోగా చెల్లించి తమ ఆస్తిపన్ను డిమాండ్ పై 5 శాతం రిబేటు ను పొందవలసినదిగా కోరడమైనదన్నారు. కావున విశాఖ నగర పరిధిలోని గృహ యజమానులు / ఆస్తిపన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదావకాశములు వినియోగించుకొని జి.వి.యం.సి.కి చెల్లించవలసిన ఇంటిపన్నులు, ఖాళీ జాగా పన్నుల బకాయిలు వెంటనే చెల్లించి 50 శాతం వడ్డీ మినహాయింపును అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తి , ఖాళీ స్థలాల పన్నుపై 5 శాతం రిబేటును పొంది నగర అభివృద్ధిలో భాగస్వాములు కావలసినదిగా కోరడమైనదన్నారు. జి.వి.యం.సి. సౌకర్యం కేంద్రములలో నగదు /డి.డి./చెక్కు మరియు డెబిట్ /క్రెడిట్ కార్డుల ద్వారా మరియు జి.వి.యం.సి. వెబ్ పోర్టల్ వివరములు : gvmc.gov.in ? epayment ? property tax/vacant land tax ? Assessment Number (New / old) & email id ? enter tax amount ? pay now. ద్వారా ఆస్తి పన్ను చెల్లింపు దారులు, గృహ యజమానులు ఆస్తి పన్నులను చెల్లించుకోవచ్చునని కమిషనర్ తెలిపారు.

# సోమవారం జివిఎంసిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## - పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్‌లలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ - జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ, ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి, గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయా ల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (Public Grievance Redressal system-PGRS) కార్యక్రమం" 2026 ఏప్రిల్ 13 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై 2026 ఏప్రిల్ 13 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

గమనిక: 1) జీవీఎంసీ వెస్ట్ జోన్ కార్యాలయం 52 వ వార్డు లో గల ఎన్. ఎ.డి కొత్త రోడ్డు , గౌరీ నగర్ లో పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది.

2) నార్త్ జోన్ కార్యాలయం 51 వ వార్డులో మాధవధార ఉడా లేఅవుట్, ఆర్ . టి. ఎ ఆఫీస్ రోడ్డు, పంప్ హౌస్ వెనుక ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేయడమైనది. 3) అగనంపూడి జోన్ కార్యాలయం 85వ వార్డులో పెదమడక, శివాలయం రోడ్డు, వినాయక టెంపుల్ సమీపములో గల రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది. కావున ప్రజలు ఈ పై జోన్ల ప్రదేశాలను గమనించవలసిందిగా కోరుచూ ,మిగిలిన అన్ని జోన్ల కార్యాలయాలు యధాస్థానంలో ఉన్నవని తెలియపరచడమైనది.

# ఘనంగా బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 12 :** బిల్డర్స్ అసోసియేషన్, విశాఖ పట్నం సెంటర్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 2026-27 సంవత్సరానికి ఎన్నికైన సందర్భంగా ఆదివారం సిరిపురంలోని బి ఏ ఐ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఏ ఐ నేషనల్ ట్రస్టీ చెరువు రామకోటయ్య, పాస్ట్ చైర్మన్ డాక్టర్. కే.కుమార్ రాజా హాజరయ్యారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మాడ నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులుగా సి.హెచ్.మంగపతి రావు, కార్యదర్శిగా జి.వి.సుబ్బా రావు, ఉప కార్య దర్శిగా డి.సూరిబాబు, కోశాధికారిగా జి.పోతన రెడ్డి, బి ఏ ఐ అల్ ఇండియా జనరల్ కౌన్సిల్ మెంబెర్స్‌గా ఏ.కాశీవిశ్వేశ్వరావు, పి. హెచ్.కే. కి షో ర్ , Imm.Past.Chairman Ch.Navneeth, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ గా డాక్టర్ కే. కుమార్ రాజా, పి. సత్య నారాయణ, కే. వెంకటేశ్వర్లు, ఏ. చిన్నారావు రెడ్డి, జీ.వి. రవిరాజు, జే. ధనువు, సుధీర్ ఓజా, ఎస్. రామ్ గోపాల్, బి వి ఎస్ సుబ్బ రాజు, వి. శ్రీనివాసరావు, వి, రాములు, పి. వివేక్ రెడ్డి, ఏ. మనోహర్ రెడ్డి, జి. రామరాజు, టి. వెంకటేశ్వర రెడ్డి, కార్యనిర్వాహక కమిటీకి ప్రత్యేక ఆహ్వా నితులుగా డా.ఆర్.వెంకటేశ్వర రావు, డా.ఎస్.విజయ కుమార్, పి.మురళీ మహా యేశ్వర రాజు, జి.రామ్ మోహన్ ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు మాడ నారా యణ మూర్తి మాట్లా డుతూ ఈ నూతన కార్యవర్గం సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలోను, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని చెప్పారు.

# జీవీఎంసీలో మహాత్మా జ్యోతిభా పూలే కు ఘన నివాళి..



**విశాఖపట్నం ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్) :** అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిభా పూలే అని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్.సత్యవేణి పేర్కొన్నారు. ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యా లయంలో సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణ మూర్తి, ఎస్ఎస్ వర్మ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి), కార్యదర్శి బి.వి. రమణ, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తదితరులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సంద ర్భంగా అదనపు కమిషనర్ పి ఎమ్. సత్యవేణి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిభా పూలే సేవలు ఎనలేనివని, ఈ దేశ ప్రజలు ఎప్పటికీ ఆయనను గుర్తుంచు కుంటారని, ముఖ్యంగా ఆయన అంటరాని తనం నిర్మూలనకు, కుల వివక్షతకు, వితంతు వుల ఉద్ధరణకు, మహిళలకు విద్య అవసరమని వారికోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు.

మహారాష్ట్రానికి చెందిన పూలే సత్య శోధక సమాజ్ స్థాపించి అణగారిన వర్గాల ఉన్నత కోసం పనిచేసిన సంఘంలో అన్ని కులాల ప్రజలకు స్థానం కల్పించాలని, అలాగే పూలే భార్య కూడా సావిత్రిబాయి గొప్ప సంఘ సంస్కర్తని ఆమె బాలికలు, స్త్రీల విద్యకు ఎంతో పాటు పడ్డారని అదనపు కమిషనర్ కొని యాడారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఆఫీసు ఇంచార్జ్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, ఇతర అధికారులు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**విజయవాడ, ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్) :** బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జ్యోతిరావు ఫులే ద్విశతాబ్ది జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సామాజిక రంగంలో విశేషంగా కృషి చేసిన 11 మంది ప్రతిభా వంతులకు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఫులే పురస్కారాలు అందజేశారు. వివిధ బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను మంత్రి సవిత సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త' సంక ల్పంతో బీసీల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఫులే స్మృతివనం ఏర్పాటుకు ప్రభుత్వం స్థల పరిశీలన చేస్తోందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 1982లో ఎన్టీఆర్ తెదేపాను స్థాపించిన అనంతరమే బీసీలకు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా గౌరవప్రదమైన గుర్తింపు లభించిందన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ.. కూటమి ప్రభుత్వం బీసీల రక్షణ నిమిత్తం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసు కొస్తుందని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ..

బీసీలకు రాజ్యాధికారం కల్పించాలన్న లక్ష్యానికి కట్టుబడిన ముఖ్య మంత్రి చంద్ర బాబు రాష్ట్ర మంత్రివర్గంలో ఎనిమిది మంది బీసీలకు ప్రాతినిథ్యం కల్పించారని కొని యాడారు. కేంద్ర క్యాబి నెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉండడం గర్వ కారణమన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com